కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 16, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


# లక్ష్యానికి దూరంలో సింగరేణి

## 72 మిలియన్ టన్నుల టార్గెట్‌కు సవాలు.. మార్చి నెలపై ఆశలు



2లో

గోదావరిఖని, ప్రభాతవార్త: దేశానికి బొగ్గు సరఫరాలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి కొల్లియరీస్ కంపెనీ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యానికి ఇంకా దూరంగానే ఉంది. కేంద్ర బొగ్గు శాఖతో సమన్వయంగా ఈ ఏడాది 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని యాజమాన్యం నిర్ణయించినప్పటికీ, జనవరి చివరి నాటికి సాధించిన గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

వార్షిక లక్ష్యం - నెలకు 6 మిలియన్ టన్నులు అవసరం

2025-26 ఆర్థిక సంవత్సరానికి 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ణయించారు.



కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: వేగంగా మారుతున్న రాజకీయ, సామాజిక సమీకరణాల నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠం ఏ పార్టీ అధిరోహించనుందో ఉత్కంఠకు గురిచేస్తుంది. 30 సీట్లతో కార్పొరేషన్ లో అతి పెద్ద పార్టీగా అవతరించిన కమలం పార్టీకి ఒంటరిగా మేయర్ పీఠం దక్కించుకునేందుకు కావలసిన మెజారిటీకి ఎక్స్ అఫిషియో ఓటు కలిపితే ఇంకా నాలుగు సీట్లు కావాల్సి ఉంటుంది. అయితే ఎన్నికలు జరిగిన వెంటనే ఇద్దరు, మరుసటి రోజు మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు బిజెపి పార్టీలో చేరారని కేంద్ర సహాయ మంత్రి కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే.

# "కిస్సా కుర్సీ కా"..?

13 కలిసొచ్చేనా..!

కమలం వికసించేనా..!

మారుతున్న సమీకరణాలు

ఉత్కంఠగా మేయర్ ఎంపిక

2లో

అయితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,మేయర్ ఎన్నికపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఆదివారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వేములవాడలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ పార్టీగా గతంలో తాము 13 సీట్లు గెలిచినప్పుడు కూడా కరీంనగర్ లో మేయర్ అయ్యాంమంటూ చెప్పడం చర్చకు దారి తీసిందనే చెప్పుకోవచ్చు.అనూహ్యంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్పొరేటర్లు, ముగ్గురు ఇండిపెండెంట్ కార్పొరేటర్లతో పాటు, ఎంఐఎం పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్టు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ కార్యాలయం నుంచి ఆదివారం ప్రకటన వెలువడింది.. దీంతో తెర వెనుక ఏదో జరుగుతుంది అని కార్పొరేషన్ వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. మేయర్ పీఠం ఎవరిది అనే అంశంపై వార్త ప్రత్యేక కథనం.



# శివోహం

శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఆదిదంపతుల కళ్యాణం

తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేకాలు, పూజలు .. పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు

2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం భక్తిభావంతో పరవశించి పోయింది. శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా, అంగరంగ వైభవంగా నిర్వహించబడగా, ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.




2లో

# నేడే మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి రెండు కాంగ్రెస్ వర్గాలు క్యాంపుకు తరలింపు

హైదరాబాదులో కాంగ్రెస్ అధిష్టానంతో మంతనాలు.. అధిష్టానం చొరవతో రెండు వర్గాల మధ్య కుదిరిన సయోధ్య

మున్సిపల్ చైర్మన్‌గా ములస్తం లావణ్య మహేష్ ?

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ఎన్నిక పంచాయతీ కాంగ్రెస్ అధిష్టానం వద్దకు చేరడంతో రెండు వర్గాలను అధిష్టానం సయోధ్య కుదుర్చున్నట్లు సమాచారం.

కాంగ్రెసులో రెండు వర్గాలుగా వి డిపోయి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం రెండు వర్గాల కౌన్సిలర్ గా గెల్పొందిన అభ్యర్థులను క్యాంపులకు తరలించిన విషయం తెలిసిందే. ఇట్టి విషయంలో కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ గా ఉండడంతో పాటు ఆదివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం రెండు వర్గాలను హైదరాబాదులోని ప్రజా భవానుకు పిలిపించుకొని చర్చించినారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గంలోని సమీన్ల శ్రీనివాస్ లావణ్య, అడ్వాల జ్యోతి లక్ష్మణ్ లు ఇద్దరి పేర్లు చైర్మన్గా అధిష్టానానికి ప్రతిపాదించారు అలాగే మాజీ మంత్రి జీవన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గా నియమకానికి తోపారపు లావణ్య రజనీకాంత్ ములస్తం లావణ్య మహేష్ లను ఇద్దరు పేర్లను అధిష్టానానికి ప్రతిపాదించారు.

# "కిస్సా కుర్సీ కా"..?

### 13 కలిసొచ్చేనా..!
### కమలం వికసించేనా..!
### మారుతున్న సమీకరణాలు
### ఉత్కంఠగా మేయర్ ఎంపిక

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** వేగంగా మారుతున్న రాజకీయ, సామాజిక సమీకరణాల నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠం ఏ పార్టీ అధిరోహించనుందో ఉత్కంఠకు గురిచేస్తుంది. 30 సీట్లతో కార్పొరేషన్ లో అతి పెద్ద పార్టీగా అవతరించిన కమలం పార్టీకి ఒంటరిగా మేయర్ పీఠం దక్కించుకునేందుకు కావలసిన మెజారిటీకి ఎక్స్ అఫిషియో ఓటు కలిపితే ఇంకా నాలుగు సీట్లు కావాల్సి ఉంటుంది. అయితే ఎన్నికలు జరిగిన వెంటనే ఇద్దరు, మరుసటి రోజు మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు బిజెపి పార్టీలో చేరారని కేంద్ర సహాయ మంత్రి కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. అయితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మేయర్ ఎన్నికపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఆదివారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వేములవాడలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ పార్టీగా గతంలో తాము 13 సీట్లు గెలిచినప్పుడు కూడా కరీంనగర్ లో మేయర్ అయ్యాంమంటూ చెప్పడం చర్చకు దారి తీసిందనే చెప్పుకోవచ్చు. అనూహ్యంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్పొరేటర్లు, ముగ్గురు ఇండిపెండెంట్ కార్పొరేటర్లతో పాటు, ఎంఐఎం పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్టు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కార్యాలయం నుంచి ఆదివారం ప్రకటన వెలువడింది.. దీంతో తెర వెనుక ఏదో జరుగుతుంది అని కార్పొరేషన్ వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. మేయర్ పీఠం ఎవరిది అనే అంశంపై వార్త ప్రత్యేక కథనం.

#### మారుతున్న సమీకరణాలు :

30 సీట్లతో బీజేపీ కార్పొరేషన్ మేయర్ పీఠం అధిరోహించడం లాంఛనమే చర్చ కొనసాగుతుంది. అందుకు అనుగుణంగానే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కూడా ఎన్నికల అనంతం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేయర్ పీఠం అధిరోహించబోతున్నాం అంటూ ప్రకటించారు. అంతకు ముందు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్టు ప్రకటన కూడా విడుదల చేశారు. ఎన్నికలు జరిగిన రోజు ప్రశాంతంగానే ఉన్న నగరం తరువాత రోజు నుంచి గంట గంటకు మారుతున్న రాజకీయ, సామాజిక సమీకరణాలతో ఉత్కంఠను కలిగిస్తుంది. స్థానికంగా రెండు పార్టీల్లో ఉన్న ఇద్దరు కీలక నేతలు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఒకరికొకరు సహకరించుకుంటారా లేక ప్రత్యర్థిలా చూస్తున్న పార్టీకి మద్దతు ఇస్తారా అనే విషయం అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఎవరూ ఉండరూ అనేలా ఏ పార్టీలు పొత్తు కుదుర్చుకున్నా, మేము చెప్పిందే నిజం, ఆ రెండు పార్టీలు ఒక్కటే అని మరొక పార్టీ విమర్శలు గుప్పించేందుకు సిద్ధంగా ఉండడం గమనార్హం. బీజేపీ పార్టీ కార్యాలయం, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థి తమ పార్టీలో చేరినట్టు ప్రకటన విడుదల చేసిన అనంతరం సదరు కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం కొసమెరుపు.

#### ఉత్కంఠగా మేయర్ ఎంపిక :

కార్పొరేషన్ మేయర్ పీఠం ఏ పార్టీకి దక్కనుందో ఉత్కంఠ కలిగిస్తున్న విషయం తెలిసిందే. మరోపక్క ఎవరు మేయర్ అనేది అక్కడ ప్రశ్నగానే మిగిలింది.. మెజారిటీ స్థానాలు గెలిచిన పార్టీ మేయర్ పీఠం పైన కూర్చుంటే దాదాపు 4గురు అభ్యర్థులు పోటీలో ఉండగా, కూటమి దక్కించుకుంటే మాత్రం మద్దతు తెలిపే ప్రతీ ఒక్క స్వతంత్ర అభ్యర్థి మేయర్ పీఠం ఆశించే అవకాశం ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి. గెలిచిన అభ్యర్థులు పార్టీ ఆదేశాలను అనుసరించి పొత్తు ధర్మం పాటించే అవకాశాలు ఎక్కువగా ఉండనున్నాయి. ఎవరికి మేయర్ పదవి దక్కినా మరొకరు వెన్నుపోటు పొడిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని రాజకీయ విశ్లేషకుల అంచనా.

#### పార్టీల విప్ జారీ :

అందరికంటే ముందు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ విప్ జారీ చేసినట్లు సమాచారం. వారి పార్టీ గుర్తుపై గెలిచిన అభ్యర్థులు పార్టీ ఆదేశానుసారం నడుచుకోవాలని, కాదని అంటే ఎన్నిక రద్దు అయ్యే వరకు న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అదే విధంగా ప్రతీ పార్టీ కూడా విప్ జారీ చేయనున్నట్టు సమాచారం. పార్టీలు విప్ జారీ చేసే క్రమంలో స్వతంత్రులుగా గెలిచిన అభ్యర్థులు మాత్రం కీలకమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే చర్చ కొనసాగుతుంది. బిజెపి లేదా కాంగ్రెస్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకొనే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.. ఏది ఏమైనా రాజకీయ చదరంగంలో అధికారం కోసం జరిగే పోరుకు పరాకాష్టగా కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక ఉండబోతుండనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదేమో.

## ప్రమాణ స్వీకారానికి సిద్ధం

### కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు తగిన ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులను కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. పాలకవర్గం ఎన్నిక, ప్రమాణ స్వీకారం నేపథ్యంలో నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేయర్ ఎన్నిక సంధర్బంగా సోమవారం మద్యాహ్నం వరకు పౌర సేవలను నిలిపివేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు నగరపాలక సంస్థలోకి అనుమతి లేదన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం నగరపాలక సంస్థలో ప్రమాణ స్వీకార ప్రక్రియ ఉదయం 10:30 గంటల 12:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. నియమ నిబంధనల ప్రకారం మేయర్, డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నికను వెబ్ కాస్టింగ్, నిఘా నేత్రాల ఆధీనంలో కొనసాగుతుందన్నారు. ప్రతిది రికార్డు చేయడం జరుగుతుందని తెలిపారు. పరోక్ష ఎన్నిక కు సరైన కోరం లేకుంటే కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక మీడియా పాయింట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, కార్యక్రమాలకు సంబంధించి లైవ్ స్కీన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాణ స్వీకారం, పరోక్ష ఎన్నిక భారీ పోలీస్ బంధోబస్తు మద్య కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హరహర మహాదేవ శంభో శంకర

### శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు
### స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం
### వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఆదిదంపతుల కళ్యాణం
### తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేకాలు, పూజలు
### పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు
### భక్తుల కోసం తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తిభావంతో పరవశించి పోయింది. శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా, అంగరంగ వైభవంగా నిర్వహించబడగా, ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులలో మెరిసిపోతూ పండుగ వాతావరణానికి మరింత కలర్ తీసుకొచ్చారు. పట్టుచీరలు, ఆభరణాలతో అలంకరించుకున్న మహిళలు భక్తిశ్రద్ధలతో శివయ్యకు పూజలు నిర్వహించగా, రంగురంగుల లంగాఓణీలు, కుర్తా పైజామాలు ధరించిన చిన్నారుల సందడితో ఆలయ పరిసరాలు కళకళలాడాయి. ఈ వేడుకలో ప్రతి ఒక్కరూ తమ తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ముస్తాబై శివ పార్వతుల కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. తెల్లవారుజాము నుండే ఆలయ అర్చకులు స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించగా, భక్తుల శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక మారుమ్రోగింది. రంగురంగుల పుష్పాలు, విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబైన ఆలయం శోభాయమానంగా దర్శనమివ్వగా, కళ్యాణ వేడుకలో భాగంగా నిర్వహించిన క్రతువులు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టాల మల్లేశం ఆధ్వర్యంలో సర్పంచులు పాటకుల అనూష, దండే వెంకటేశ్వర్లు, తొగరు శ్రీనివాస్, నాంపల్లి సంపత్ కుమార్ తమ సేవలను అందించగా, ఉప సర్పంచులు కొప్పుల మహేష్, దావు సంపత్ రెడ్డి సహా కమిటీ సభ్యులు దేవసాని శంకరయ్య, వజ్ర రెడ్డి, బెజ్జంకి రమేష్, వెంకటరమణ, బండి రాజయ్య, మేర శ్రీనివాస్, బండి స్వామి, పాటకుల అనిల్ తదితరులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయగా, తీర్థప్రసాద వితరణతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. పరమశివుని అనుగ్రహం కోసం భక్తులు బారులు తీరి దర్శనం చేసుకోవడంతో జూలపల్లి ఒక పుణ్యక్షేత్రాన్ని తలపించింది. మంగళవాయిద్యాలు, వేద మంత్రాల సాక్షిగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవం ప్రతి ఒక్కరి హృదయాలను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. చివరగా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వేడుకను అత్యంత విజయవంతంగా ముగించారు.

## నేడే మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి రెండు కాంగ్రెస్ వర్గాలు క్యాంపుకు తరలింపు
### హైదరాబాదులో కాంగ్రెస్ ఆది స్థానంతో మంతనాలు
### అధిష్టానం చొరవతో రెండు వర్గాల మధ్య కుదిరిన సయోధ్య
### మున్సిపల్ చైర్మన్ గా ములస్తం లావణ్య మహేష్ ?

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ఎన్నిక పంచాయతీ కాంగ్రెస్ అధిష్టానం వద్దకు చేరడంతో రెండు వర్గాలను అధిష్టానం సయోధ్య కుదుర్చున్నట్లు సమాచారం. కాంగ్రెసులో రెండు వర్గాలుగా వి డిపోయి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం రెండు వర్గాల కౌన్సిలర్గా గెల్పొందిన అభ్యర్థులను క్యాంపులకు తరలించిన విషయం తెలిసిందే. ఇట్టి విషయంలో కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ గా ఉండడంతో పాటు ఆదివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం రెండు వర్గాలను హైదరాబాదులోని ప్రజా భవానుకు పిలిపించుకొని చర్చించినారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గంలోని సమీన్ల శ్రీనివాస్ లావణ్య, అడ్వాల జ్యోతి లక్ష్మణ్ లు ఇద్దరి పేర్లు చైర్మన్గా అధిష్టానానికి ప్రతిపాదించారు అలాగే మాజీ మంత్రి జీవన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గా నియమకానికి తోపారపు లావణ్య రజనీకాంత్ ములస్తం లావణ్య మహేష్ లను ఇద్దరు పేర్లను అధిష్టానానికి ప్రతిపాదించారు. కాగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మాజీ మంత్రి జీవన్ రెడ్డిని హైదరాబాదులోని ప్రజాభా భవన్లో మంత్రి లక్ష్మణ్ కుమార్, ఏ సి సి నాయకులు సావాంగ్ గోపాల్ దఫాలుగా చర్చలు జరిపారు. ఇట్టి విషయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి జెండా మోసిన కార్యకర్తలకే , 10 సంవత్సరాలు బి ఆర్ ఎస్ తో పోరాడి న వారికే మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటు విషయాన్ని అధిష్టానం సీరియస్ గా తీసుకుంది. ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఒక దశలో మాజీ మంత్రి జీవన్ రెడ్డికి రాజ్యసభ ఇస్తామని ఇట్టి మున్సిపల్ చైర్మన్ విషయంలో పక్కకు తప్పుకోవాలని తెలపడంతో నాకు పదవి వద్దు కాంగ్రెస్ కార్యకర్తలు జండా మోసిన వారికే చైర్మన్ పదవి ఇవ్వాలని అధిష్టానానికి కరకండిగా చెప్పారు. ఇట్టి జై చాలా మున్సిపల్ చైర్మన్ పదవి అధిష్టానం సీరియస్గా తీసుకొని అన్ని రకాలుగా ఆలోచించిన పిదప మున్సిపల్ చైర్మన్ పదవి జీవన్ రెడ్డి ప్రతిపాదించిన పేరు మొలస్తాం లావణ్య మహేష్ కు అధిష్టానం ఆమోదముద్ర వేసినట్లు తెలిసింది.

# లక్ష్యానికి దూరంలో సింగరేణి

### 72 మిలియన్ టన్నుల టార్గెట్కు సవాలు.. మార్చి నెలపై ఆశలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశానికి బొగ్గు సరఫరాలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి కొల్లియరీస్ కంపెనీ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యానికి ఇంకా దూరంగానే ఉంది. కేంద్ర బొగ్గు శాఖతో సమన్వయంగా ఈ ఏడాది 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని యాజమాన్యం నిర్ణయించినప్పటికీ, జనవరి చివరి నాటికి సాధించిన గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వార్షిక లక్ష్యం - నెలకు 6 మిలియన్ టన్నులు అవసరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ణయించారు. దీన్ని చేరుకోవాలంటే నెలకు సగటున 6 మిలియన్ టన్నుల బొగ్గు తవ్వకాలు జరగాల్సి ఉంది. తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్) కోసం 16 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించారు. అయితే తరువాతి నెలల్లో అనేక కారణాల వల్ల ఉత్పత్తి ఊపందుకోలేకపోయినట్లు తెలుస్తోంది. జనవరి 31 నాటికి 48.88 మిలియన్ టన్నులు తాజా గణాంకాల ప్రకారం జనవరి 31, 2026 నాటికి సుమారు 48.88 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే ఉత్పత్తి అయింది. ఇది వార్షిక లక్ష్యంలో 68 శాతం మాత్రమే. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 6 నుండి 7 శాతం వరకు వెనుకబడి ఉన్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. మార్చి 31తో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఇంకా 23.12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉంది. అంటే మిగిలిన కాలంలో అత్యధిక ఉత్పత్తి సాధించాల్సిన అవసరం ఏర్పడింది. ఉత్పత్తి తగ్గుదలకు ప్రధాన కారణాలు నైరుతి రుతుపవనాల సమయంలో ఓపెన్కాస్ట్ గనుల్లోకి భారీగా నీరు చేరడం వల్ల తవ్వకాలు మరియు రవాణా కార్యక్రమాలు దెబ్బతిన్నాయి. నీటి తొలగింపుకు అదనపు సమయం పట్టడం ఉత్పత్తిపై ప్రభావం చూపింది. నైనీ బ్లాక్లో జాప్యం:ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్లో ఆశించిన స్థాయిలో తవ్వకాలు ప్రారంభం కాకపోవడం కూడా లక్ష్య సాధనలో ఆటంకంగా మారింది. సాంకేతిక, పరిపాలనా జాప్యాలు ఉత్పత్తి పెరుగుదలను ప్రభావితం చేశాయి.

#### యంత్రాల మరమ్మతులు:

కొన్ని గనుల్లో భారీ యంత్రాల మరమ్మతులు, నిర్వహణ పనులు, క్షేత్రస్థాయి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఉత్పత్తి అంతరాయం కలిగింది. రవాణా వ్యవస్థలోనూ ఇబ్బందులు తలెత్తినట్లు సమాచారం. మార్చి నెలపై దృష్టి లక్ష్యాన్ని చేరుకోవాలంటే మార్చి నెలలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి సాధించాల్సి ఉందని యాజమాన్యం స్పష్టం చేసింది. నూతన సీఎండీ అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రతి ఏరియాలో ఉత్పత్తి పెంపుపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిసింది. ఓపెన్కాస్ట్, అండర్గ్రౌండ్ గనుల్లో అదనపు షిఫ్టులు, యంత్రాల సమయానుకూల మరమ్మతులు, రవాణా సదుపాయాల మెరుగుదల వంటి చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

#### సవాలే కానీ సాధ్యమేనా?

సింగరేణి గతంలోనూ చివరి నెలల్లో ఉత్పత్తిని గణనీయంగా పెంచిన అనుభవం ఉన్నప్పటికీ, ఈసారి 23 మిలియన్ టన్నులకు పైగా మిగిలిన లక్ష్యాన్ని చేరుకోవడం సవాలుగా మారింది. ఉత్పత్తి వేగం పెంచడంలో యాజమాన్యం, కార్మికుల సమన్వయం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తానికి 2025-26 ఆర్థిక సంవత్సరపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సింగరేణికి కఠిన పరీక్షగా మారింది. మార్చి నెలలో సంస్థ పనితీరు ఎలా ఉండబోతోందన్నదే ఇప్పుడు పరిశ్రమ వర్గాల్లో చర్చనీయాంశమైంది.



# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

గూడూరులోని సనాతన శివాలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని ఆదివారం రాత్రి కనువిందుగా, వైభవోపేతంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయంలో మూడు రోజులుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చివరి రోజైన ఆదివారం కళ్యాణోత్సవ నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఆ రోజు సాయంత్రం నుండి పలు వేడుకలు నిర్వహించారు. తొలుత స్థానిక లక్ష్మీ మ్నారాయణ స్వామి వారి ఆలయంలో శివపార్వతుల ఎదురుకోలు కార్యక్రమాల్ని భక్తుల జయ జయ ధ్వానాల మధ్య నిర్వహించారు. అంతకు ముందు ఆది దేవతలను పలువురు భక్తుల గృహాలలో పెళ్ళికొడుకుగా పెళ్ళికూతురుగా ప్రత్యేక పూజలతో ముస్తాబు చేశారు. దేవతామూర్తుల విగ్రహాలను ఊరేగింపుగా శివాలయానికి తరలించి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపం మీద భక్తుల భాగస్వామ్యంతో కళ్యాణోత్సవాన్ని కనులవిందుగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శివనామ స్మరణ మధ్య కళ్యాణోత్సవాన్ని భక్తి పారవశ్యంతో వీక్షి ంచారు. ఆలయ అర్చకులు భానుశాస్త్రి ఆధ్వర్యంలో అర్చకుల బృందం ఈ కళ్యాణోత్సవాన్ని నిర్వహించింది. కళ్యాణోత్సవం తర్వాత వీరభద్ర హెచ్చరిక, లింగోద్భవ అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్, ఆలయ కమిటీ ప్రతినిధులు ఏపూరి రవీందర్ రెడ్డి, పింగిలి శ్రీనివాస్ లతో పాటు పలువురు నిర్వాహణ కమిటీ ప్రతినిధులు





# శివనామస్మరణతో మార మ్రోగిన హనుమకొండ శైవ క్షేత్రాలు

**ఫిబ్రవరి 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

శివరాత్రి పండుగ సందర్భంగా హనుమకొండలోని శైవ క్షేత్రాలు హర హర మహాదేవ శంభో శివ శంకర అంటూ భక్తులు దేవాలయాల్లో శివుని స్మరిస్తూ శివుడి దర్శనం కోసం వేలాదిగా బారులు తీరారు. వేయి స్తంభాల గుడి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ సిబ్బంది, దేవాలయ సిబ్బంది భక్తులకు క్యూ లైన్లు పెట్టి ఎటువంటి ఇబ్బంది కలగకుండా భారీ ఏర్పాట్లు చేశారు. హన్మకొండలోని ప్రసిద్ధి దేవాలయమైన శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో ఆదివారం తెల్లవారుజామునుండే భక్తులు వేలాదిగా బారులు తీరి శివ దర్శనం కోసం క్యూలో నిలబడ్డారు. శివుని దర్శనం అయ్యేంతవరకు శివ నామ నామస్మరణ జపిస్తూ శంభో శంకర హర హర మహాదేవ అంటూ భక్తి పారవశ్యంతో దేవాలయంలో భక్తుల శివనామస్మరణ తో మారుమోగింది. ఆలయ అర్చకులు భక్తులకు శివుని దర్శనం అందే విధంగా ఏర్పాటు చేయడమే కాకుండా వచ్చిన భక్తులందరికీ శివుని ఆశీస్సులు ఉండే విధంగా పూజలు చేశారు. ప్రధాన అర్చకులైన గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో రుద్రేశ్వరాలయంలో పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఒకపక్క విఐపి లకు మరో ప్రక్క భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రధాన అర్చకులు ఉపేంద్ర శర్మ భారీ ఏర్పాట్లు చేశారు. రుద్రేశ్వరాలయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధరణి కోట అనిల్ భక్తులకు ఎటువంటి అసౌక్యం కలగకుండా త్రాగునీటి వసతి తోపాటు భక్తుల అవసరాలకు అనుగుణంగా భారీ ఏర్పాట్లు చేశారు. అలాగే వేయి స్తంభాల గుడి వద్ద వేలాదిగా భక్తులు క్యూ లైన్ లో ఉండడంతో ట్రాఫిక్ ఎటువంటి ఇబ్బంది కలగకుండా హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి , రద్దీ ప్రాంతాల్లో పోలీసుల నియమించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. మరోపక్క వేయి స్తంభాల గుడి లోపల శాంతిభద్ర తలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మరియు క్యూ లైన్లో ఉన్న భక్తులు ఒకరి మీద పడి ఒకరు తోసుకోకుండా క్రమ పద్ధతిగా నడిచేటట్లుగా హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ భారీ ఏర్పాటు చేశారు. పద్మాక్షమ్మ గుట్ట దగ్గర ఉన్న శివాలయం శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వర ఆలయంలో కూడా వేలాది భక్తులు క్యూలో నిలబడి శంభో శంకర హర హర మహాదేవ అంటూ శివనామస్మరణ జపిస్తూ భక్తి పారవశ్యంతో శివుని దర్శనం కోసం ఆదివారం ఉదయం తెల్లవారుజామున మూడు గంటల నుండి నిలబడ్డారు. హనుమకొండలోని అనేక ప్రాంతాల్లో శైవ క్షేత్రాలలో ఆదివారం తెల్లవారుజామునుండే వేలాదిమంది శైవ భక్తులు బారులు తీరి శివుని దర్శనం కోసం ఎదురు చూడ సాగారు. ప్రధానంగా ప్రాచీన శైవ క్షేత్రాలైనటువంటి వేయి స్తంభాల గుడి మరియు సిద్దేశ్వరాలయంలో పెద్ద ఎత్తున భక్తులు చేరుకోవడంతో ఆ ప్రాంతం మొత్తం భక్తి పరవశంతో భక్తుల సందడితో కిటకిటలాడింది ఈ సందర్భంగా హన్మకొండ పోలీసులు ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి వేయి స్తంభాల గుడి తోపాటు పద్మాక్షమ్మ గుట్ట సిద్దేశ్వరాలయ ప్రాంతంలో కూడా వద్ద ట్రాఫిక్ ని నియంత్రణ చేస్తు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు హనుమకొండ లా అండ్ ఆర్డర్ సిఐ మచ్చ శివకుమార్ దేవాలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా క్యూలైన్లో వరుసక్రమంగా వెళ్లే విధంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒకపక్క వీఐపీలు మరోపక్క భక్తులు తో హనుమకొండ లోని దేవాలయాలు ఎక్కడ చూసినా భక్తులతో కిటకిటలాడాయి. ఎక్సైజ్ కాలనీలోని శ్రీ లక్ష్మీ మ్ర గణపతి దేవాలయంలో వేలాది భక్తులు స్వామి వారికి అర్చన చేయించడం కోసం కోసం ఉదయం నుండి బారులు తీరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమరయ్య, కార్యదర్శి రామచంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు గైని సత్యనారాయణ, కమిటీ సభ్యులు అశోక్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, అనంతరెడ్డి, ప్రతాపరెడ్డి, దేవేందర్ రెడ్డి, రవిశంకర్, అరుణ, తదితర ఆలయ కమిటీ సభ్యులు తెల్లవారుజామునే ఆలయం కి వచ్చి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీటి వసతి మజ్జిగ ప్యాకెట్లు ప్రసాదాలు తదితర సౌకర్యాలను భక్తులకు అందించారు. అర్చనకు వచ్చిన భక్తులందరికీ ప్రధాన అర్చకులైన దినేష్ అయ్యగారు వచ్చిన భక్తులందరూ ఎటువంటి ఇబ్బంది పడకుండా వారికి ఆలయంలో అర్చనలు చేసి శివుని ఆశీస్సులు భక్తులందరికీ అందే విధంగా పూజలు చేశారు.








## నేరాలు-దారుణాలు

# వాహనాల దొంగతనాలతో ప్రజల ఆందోళన

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలో గత కొన్ని రోజులుగా వరుసగా వాహనాల దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. హుజురాబాద్ పట్టణంలో వివిధ వాడల్లో ఇంటి ముందు పార్కు చేసి



ఉంటున్న ద్విచక్ర వాహనాలను తరచూ దొంగలు చోరీ చేస్తున్నారు. విద్యానగర్ లో ఒకరి ఇంటి ముందు నిలిపిన మోటార్ సైకిల్ ను నిన్న రాత్రి ఎత్తుకెళ్లగా అది సిసి కెమెరాలో రికార్డు అయింది. పలు వీధుల్లో ఇంటి ముందు పార్కు చేసి ఉన్న వాహనాలను ఎత్తుకెళ్తున్నారు. గతంలో హుజురాబాద్ పట్టణంలో విరాళాలతో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వహణ లోపం వల్ల అవి పని చేయకుండా ఉన్నాయి. దీంతో దొంగతనాలు పెరిగిపోయాయి. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీలు తిరిగితే దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పట్టణంలో వరుసగా దొంగతనాలు జరుగుతుండడంతో పోలీసులు దీనిని తీవ్రంగా పరిగణించి గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నారు. వాహనాల దొంగలతో పాటు వ్యవసాయ బావుల వద్ద నుండి మోటార్లు పైపుల దొంగతనాలు కూడా జరుగుతుండడంతో ప్రజలు మరింత భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు గస్తీ పెంచితేనే ప్రజలకు మనశ్శాంతి ఉంటుందని అంటున్నారు.

# హుజురాబాద్ లో భారీ అగ్ని ప్రమాదం....

## -- భారీ నష్టం...

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని రజక వాడలో శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ నష్టం సంభవించింది. రజక వాడలో అగ్ని ప్రమాదం సంభవించిన ఇంటిలో మూడు కుటుంబాలను నివసిస్తున్నాయి. విద్యుదాఘాతం వల్ల మంటలు రావడంతో భయపడిన మూడు కుటుంబాల వారు ఇంటి నుండి బయటకు పరుగులు పెట్టారు. మంటలు తీవ్రంగా కావడంతో భారీ నష్టం జరిగింది. ఈ సందర్భంగా ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలడంతో గోడ పాక్షికంగా ధ్వంసం అయింది. ఈ సందర్భంగా మూడు ఇండ్లలో ఉన్న ఫ్యాన్లు, ఫ్రిజ్లు, టీవీలు, మంచాలు, తలుపులు, ఇంటి పైకప్పు కర్రలు, ఇతర వస్తువులు పూర్తిగా మంటలకు ఆహుతి అయ్యాయి. కాగా కుమార్ ఇంట్లో రెండు లక్షలు 500 నోట్ల రూపాయలు పాక్షికంగా కాలిపోయాయి. ఈ భారీ అగ్ని ప్రమాదం వల్ల సుమారు 15 లక్షల రూపాయలు, మూడు కుటుంబాలకు నష్టం వాటిల్లాయి. ఫైర్ అధికారులు మంటలను అర్పడానికి తీవ్రంగా కష్టపడ్డారు. వారికి తోడుగా చుట్టుపక్కల ఉన్న ప్రజలు సైతం మంటలను ఆర్పారు. కాగా సంబంధిత అధికారులు అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.






# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**

**శివనామస్మరణలతో మధ్య మార్మోగిన దేవాలయాలు**

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలో మహాశివరాత్రి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని మహాదేవ స్వామి ఆలయం నగరేశ్వర ఆలయం లతోపాటు పలు శివాలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అభిషేకాలు ప్రత్యేక నిర్వహించారు. తెల్లవారు జాము నుండే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని శివలింగానికి అభిషేకాలు నిర్వహించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా పలు ఆలయాల అర్చకులు మాట్లాడుతూ మహాశివరాత్రి భక్తులందరికీ ప్రీతికరమైందన్నారు. హిందువుల పండుగలలో మహాశివరాత్రి ప్రశస్తమైనది. ప్రతీ ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు చంద్రుడు శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనప్పుడు వస్తుంది. శివుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణంలో ఉందనీ, చాంద్రమాన నెల లెక్క ప్రకారం, ఈ రోజు గ్రెగేరియన్ క్యాలెండర్లో ఫిబ్రవరి లేదా మార్చి నెలలో వస్తుందన్నారు. హిందువు ల క్యాలెండర్ నెలలో మాఘ మాసం కృష్ణ పక్ష చతుర్దశి సంవత్స రంలో పన్నెండు శివరాత్రులలో మహా శివరాత్రి అత్యంత పవిత్రమైనదిగా భావింపబడు తుందన్నారు. రోజంతా ఉపవాసం, రాత్రి అంతా జాగరణ చేస్తారని,



శివభక్తులు తెల్లవారుజామున లేచి, స్నానం చేసి, పూజలు చేసి, ఉపవాసం ఉండి రాత్రి అంతా జాగరణము చేసి మరునాడు భోజనం చేస్తారు . రాత్రంతా శివ పూజలు, అభిషేకములు, అర్చనలు, శివలీలా కథాపారాయణలు జరుపుతారన్నారు. మహా శివరాత్రి రోజున, నిషితా కాలం శివ పూజ అనుసరించుటకు అనువైన సమయమని, శివుడు లింగ రూపంలో భూమి మీద కనిపించిందే నిషితా కాలం జరుపుకుం తారని, శివాలయాలు లో, అత్యంత పవిత్రమైన లింగోద్భవ పూజ నిర్వహిస్తారు. భక్తుల రాకతో ఆలయాలన్ని శివనామస్మరణతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 అధ్యక్షుడిగా బండి రాజు

**చిట్యాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**



చిట్యాల సిసిపిఎల్ క్రికెట్ సీజన్ 4 అధ్యక్షునిగా బండి రాజు ను కమిటి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మాటూరి లవన్ బాబు , కోశాధికారిగా వేల్పుల రాజు కుమార్, ఉపదక్షులుగా కంచం అంజిత్, గడ్డం సాయి నితిన్, సోషల్ మీడియా ఇంచార్జి గా గుండా వెంకటేష్ , ప్రచార కార్యదర్శులుగా మాటూరి కుషన్ బాబు, సరిగొమ్ముల అజయ్, బుర్ర రాహుల్, కమిటీ సభ్యులుగా బన్నీ, విన్ను, మిన్ను తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షుడు బండి రాజు తెలిపారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త:**



మండలంలోని పిడిసిల్ల, పర్లపల్లి, పోతుగల్లు, మొగుళ్లపల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తుల రాకతో ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు జాగారం, ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాల్లో శివపార్వతుల కళ్యాణాన్ని ఆల యాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొగుళ్లపల్లి, పిడిసిల్ల, పర్లపల్లి గ్రామాల్లో జరిగిన శివపా ర్వతుల కళ్యాణంలో అయా గ్రామాల సర్పంచ్లు, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు

**పలిమెల(కాళేశ్వరం), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

మహశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విస్తృత శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ పరిసరాలు, ప్రధాన ఘాట్, సరస్వతి ఘాట్, బస్టాండ్ ప్రాంతం, దేవస్థానం ఆవరణం మరియు పార్కింగ్ స్థలాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు నిర్వహించారు.

**–సిబ్బంది విభజన మరియు పర్యవేక్షణ..**

ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలే చేయడానికి శానిటేషన్ సిబ్బందిని రెండు షిఫ్ట్లు మరియు రెండు సెక్టర్లుగా విభజించారు. ప్రతి షిఫ్ట్కు 60 మంది శానిటేషన్ కార్మికులు, 25 మంది గ్రామ పంచాయతీ ఎంపిడబ్ల్యు వర్కర్లు విధులు నిర్వహించారు. మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఇద్దరు సెక్టోరియల్ అధికారులు(మండల పంచాయతీ అధికారులు) మరియు 14 మంది సూపర్వైజర్లు (పంచాయతీ కార్యదర్శులు) నియమితులై పర్యవేక్షించారు.

**–ప్రధాన చర్యలు...**

ప్రధానంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే ప్రధాన ఘాట్ మరియు సరస్వతి ఘాట్ ప్రాంతాల్లో నిరంతర శుభ్రత చర్యలు చేపట్టారు. చెత్త సేకరణ, డ్రైనేజ్ పరిశుభ్రత, త్రాగునీటి



సౌకర్యాలు, తాత్కాలిక మరుగుదొడ్ల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. బస్టాండ్ మరియు పార్కింగ్ ప్రాంతాల్లో కూడా శుభ్రతను కాపాడేందుకు ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

**–అధికారుల పక్యవేక్షణ..**

ఈ కార్యక్రమాన్ని కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో డిఎల్పిఓ ఎం.మల్లిఖార్జున్ రెడ్డి, ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఎంపీఓ భవాని, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పర్యవేక్షణలో సమర్థవంతంగా నిర్వహించారు. అధికారులు ప్రత్యక్షంగా పర్యటిస్తూ సిబ్బందికి సూచనలు అందించి పనులను వేగంతం చేశారు.

**–అదనపు సౌకర్యాలు..**

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చెత్త బుట్టలు అదనంగా ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి గంటకూ ట్రాకట్లతో చెత్త తొలగింపు చర్యలు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు. ప్రధాన రహదారుల వెంట దుమ్ము లేకుండా నీటిని ట్యాంకర్లతో తడుపుతూ లైనింగ్ ఏర్పాటు చేశారు. గ్రామంలోని వీధులలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు.

**–భక్తుల అభినందనలు...**

భక్తులు కూడా స్వచ్ఛత పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. మహా శివరాత్రి వేడుకలు ప్రశాంతంగా, పరిశుభ్రంగా నిర్వహించడంలో గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆదర్శంగా నిలిచారని భక్తులు అభినందించారు. ఈవిధంగా ముందస్తు ప్రణాళికతో చేపట్టిన శానిటేషన్ చర్యలు భక్తులు సౌకరవ్యంతమైన వాతావరణాన్ని కల్పించాయి.



## మేడిపల్లి ఆలయంలో పట్టు వస్త్రాల సమర్పణ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి వారికి సర్పంచ్ గ్రామ పాలకవర్గ సభ్యులు పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య వీరికి ఆశీర్వచనం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మేడిపల్లి గ్రామం ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామి వారిని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి దాస్, దేశవేని కృష్ణ రమ్య, ఆర్మూరి హరీష్ , గోస్క మధు ,నీలం నవీన్ , డబ్బా బాబు గౌడ్, మోతే కౌసల్య చారి, పంచాల రాజశేఖర్ , బండ్ల అనిల్, కేతవేనీ మహేందర్, ఎండీ ఆన్సర్ , గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటా

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటా నాని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ కౌన్సిలర్ గా గెలుపొందిన సమీండ్ల వాణి, అడువాల జ్యోతి పేర్లను చైర్ పర్సన్ అభ్యర్థినిలు గా ప్రతిపాదంచాను అన్నారుకాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు 30 మందికి పైగా అభ్యర్థులు వీరికి మద్దతుగా ఉన్నారు. వీరిద్దరికీ కాంగ్రెస్ పార్టీతో పని చేసిన అనుబంధం ఉంది అన్నారు ఇద్దరు బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆడబిడ్డలు అన్నారు అన్నారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించా జాను అన్నారుమాజీ మంత్రి జీవన్ రెడ్డి మాత్రం ఇండిపెండెంట్ అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు అన్నారు మాది మొదటి నుండి కాంగ్రెస్ కుటుంబమే అన్నారు మా కుటుంబ పెద్దలు కాంగ్రెస్ నుండి ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా పని చేశారు అన్నారు జగిత్యాల పట్టణ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ తో కలిసి పని చేస్తున్న, మున్సిపల్ లో గెలిచిన అభ్యర్థులు సైతం ప్రభుత్వం తో కలిసి పని చేయటానికి సిద్ధముగా ఉన్నారు అన్నారు మున్సిపల్ ఎన్నికల సమయంలో జగిత్యాల లో జరిగిన పరిణామాలన్ని మాజీ మంత్రి ,ఇంచార్జ్ బసవరాజు సారయ్య అధిష్టానానికి నివేదికలు పంపించారు అన్నారు. సోమవారం చైర్ పర్సన్ ఎన్నికల ఉన్న నేపథ్యంలో పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటాను అన్నారు



# నర్సంపేట మున్సిపల్ చైర్మన్‌గా లక్ష్మీరామానంద్..?

**-నేడు చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక**

నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపల్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ తరుపున చైర్మన్ పదవి పెండెం లక్ష్మీరామానంద్‌ను వరించనుంది. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి ఈ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటిగా బలమైన అభ్యర్థులను భరిలో దింపాయి. .30 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 21 వార్డులను గెలుచుకొని విజయకేతనం ఎగరవేసింది. కాగా మొదటి నుంచి చైర్మన్ పదవి పెండెం లక్ష్మీరామానంద్‌కే వరిస్తుందనే ఊహాగానాలు వినపడ్డాయి. చైర్మన్ పదవిని బీసీ మహిళకు కేటాయించగా లక్ష్మీరామానంద్ 25వ వార్డు కౌన్సిలర్‌గా బరిలో నిలిచి గెలుపొందారు. పెండెం లక్ష్మీ గతంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్‌గా పదవి నిర్వహించారు. ఐదేండ్ల అనుభవం ఉన్న లక్ష్మీ చైర్మన్ పదవి నిర్వర్తించడంలో సమర్ధురాలే అని చెప్పవచ్చు. విద్యావంతురాలైన లక్ష్మీ అన్ని సమస్యలపై అవగాహన కలిగి ఉంది. ఇదిలా ఉంటే లక్ష్మీభర్త రామానంద్ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వీరాభిమానిగా ఉంటూ పనిచేస్తున్నాడు. స్వర్గీయ పెండెం కట్టయ్య నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కురువృద్ధినిగా పేరుపొందారు. పెండెం కట్టయ్య మనుమడే పెండెం రామానంద్ తాత రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న




రామానంద్ కాంగ్రెస్ పార్టీలోనే ఓనమాలు నేర్చుకున్నాడు. తాత కట్టయ్య పెండెం రామానంద్‌లు రాజకీయాలలోనే రాటుతేలారు కాబట్టి వారి ఆశయాలను కొనసాగించాలనే లక్ష్యంతో రామానంద్ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. గత పది సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా పదవి చేపట్టగా ఆయన క్రమశిక్షణను గుర్తించిన దొంతి మాధవరెడ్డి పిసిసి సభ్యునిగా అవకాశం కల్పించారు. పట్టణంలో పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేసిన రామానంద్ మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్‌గా బరిలో నిలువాలని ఆశించినప్పటికి రిజర్వేషన్ అనుకూలించక పోవడంతో తన భార్యను రెండవ సారి బరిలో నిలిపి కౌన్సిలర్‌గా గెలిచారు. గడిచిన ఐదేండ్లు తన వార్డు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన లక్ష్మీరామానంద్ ఇటీవల ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో తన వార్డులో అన్ని విధులను సీసీ రోడ్లుగా మార్చి నీటి సమస్యను తీర్చడం కోసం బోర్లు వేయించారు. వార్డు సభ్యులతో పాటు పట్టణ ప్రజలు ఈ సారి అభివృద్ధికే పట్టం కట్టారు. ఈ నెల 13న వెలువడిన ఫలితాలలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ వార్డు సభ్యులు, రెండు రోజులు క్యాంపుకు పోయి నేడు నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి చైర్మన్ పదవిని ఎన్నుకునే అవకాశం ఉంది. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సైతం ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్ష్మీరామానంద్ మున్సిపల్ చైర్మన్ అని పలుమార్లు ప్రకటించడంతో ఎట్టకేలకు చైర్మన్ పదవి లక్ష్మీరామానంద్‌ను వరించనుంది.

**వైస్‌చైర్మన్‌గా గందం నరేందర్..?**

నేడు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించనుండగా వైస్ చైర్మన్‌గా ఏడవ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన గందం నరేందర్‌ను నియమించనున్నట్లుగా పలువురు చర్చించుకుంటున్నారు. ద్వారకపేట గ్రామానికి చెందిన గందం నరేందర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టిత కోసం కృషి చేశారు. గతంలో నరేందర్ తల్లి మున్సిపల్ కౌన్సిలర్‌గా పదవి నిర్వహించారు. ఈ సారి రిజర్వేషన్ రావడంతో నరేందర్ కౌన్సిలర్‌గా గెలుపొందారు. 30 వార్డులలో కాంగ్రెస్ పార్టీకి 21 వార్డులు రాగా గెలుపొందిన వారిలో గందం నరేందర్ అత్యధిక మెజార్టీతో గెలిచారు. ఆయన తన ప్రత్యర్థిపై సుమారు 690 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చైర్మన్ పదవి బీసీ మహిళా అయినందున వైస్ చైర్మన్ పదవి పురుషులకే ఇస్తారనే ప్రచారం జరగడంతో ఈ పదవి గందం నరేందర్‌ను వరించనున్నట్లు తెలిసింది.

# నాడు ఎంపీటీసీ నేడు మున్సిపల్ కౌన్సిలర్‌గా

**-చీకటి స్వరూప ఓదేలు**

**జైత్రయాత్ర**

చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

గ్రామస్తులు కార్యకర్తల సహకారం భర్త ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆమె నాడు ఎంపీటీసీగా నుండి నేడు మున్సిపల్ కౌన్సిలర్‌గా అంచలంచలుగా ఎదిగి తమ జయతియాత్రను కోనసాగిస్తూ ఆదర్శంగా లేస్తున్న సంఘటన స్థానిక మగ్దూంపురంలో నెలకొంది.

**-నాడు ఎంపీటీసీగా గెలుపొంది...**

ప్రస్తుతం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మొగ్దుపురం గ్రామం గతంలో చెన్నారావుపేట మండలంలో ఉండేటిది అనంతరం జరిగిన మండలాల పునర్విభజనలో గ్రామం నర్సంపేట మండలంలో విలీనమైంది.



కాగా 2019లో జరిగిన ఎన్నికల్లో చీకటి స్వరూప ఓదెలు కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచి ఎంపీటీసీగా గెలుపొందారు. ఎంపీపీ అభ్యర్థిని అయినప్పటికీ నాడు జరిగిన రాజకీయ ఎత్తుగడలో అవకాశాన్ని కోల్పోయారు. అయినప్పటికీ ప్రతిపక్షంలోనే ఉంటూ పార్టీని నమ్ముకుని గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. నేడు మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయంకాగా మగ్దూపురం మున్సిపాలిటీలో విలీనం కావడంతో 11వవార్డు స్థానం మహిళకు రిజర్వ్ అయింది స్థానం ఇదే అవకాశంతో చీకటి స్వరూప ఓదేలు కాంగ్రెస్ నుండి బరిలో నిలిచి అధిక మెజార్టీతో కౌన్సిలర్గా గెలుపొందారు.

**-ఎమ్మెల్యే సహకారంతో అభివృద్దే లక్ష్యం...**

కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడినడ సహకారంతో అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని నూతన మున్సిపల్ కౌన్సిలర్ చీకటి స్వరూప ఓదేలు ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా భావిస్తున్నామన్నారు. సమస్యలను పరిష్కరిస్తూ మౌళిక వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీ పరిధిలో తమ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**ఆలయాల్లో మార్మోగిన శివనామస్మరణ**

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు**

పరకాల ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త )

మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఉదయం నుంచే ఆలయాలకు పెద్దఎత్తున తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాసదీక్షలు చేపట్టి సాయంత్రం పండ్లు, ఫలాలతో దీక్షలు విరమించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని అదివారం పరకాల డివిజన్ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా



శివాలయాల్లో అభిషేకాలు, పంచామృతాభిషేకాలు చేశారు. ఉపవాస దీక్ష చేపట్టిన భక్తులు సాయంత్రం ఆలయాలకు వెళ్లి తులసి, మారేడు పత్రాలతో శివుడికి అభిషేకాలు, క్షీరాభిషేకాలు నిర్వహించి ఉపవాస దీక్షలను విరమించారు. రాత్రి జాగరణ చేస్తూ శివనామ స్మరణలో గడిపారు.

**వైభవంగా శివ కల్యాణం...**

మహా శివరాత్రి సందర్భంగా పరకాల పట్టణంలోని భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణం అదివారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా.. వేద పండితుల మంతోచ్చారణల మధ్య నిర్వహించిన స్వామివారి కల్యాణాన్ని వేలాది మంది భక్తులు తిలకించి తన్మయత్వం పొందారు. జాగారంతో నిత్యం శివనామ స్మరణ చేస్తూ కల్యాణ తంతును కనులారా వీక్షించారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



నెక్కొండ,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

మండలంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. ఆలయంలో కొలువుదీరిన బ్రహ్మసూత్ర సహిత సద్యోజాత ముఖ శివుడికి వేకువజామునుంచే రుద్రాభిషేకాలు జరిపారు. భక్తులు పంచామృతాలతో పరమశివుడిని యథాశక్తిగా అభిషేకించారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి రుద్ర నమక చమకములతో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజామున నిర్వహించిన అభిషేకాల్లో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు గుంటుపల్లి ప్రభాకర్ రావు,కొత్తకొండ గణేష్ , రాపాక అనిల్ ఈదునూరి హైమావతి శ్రీనివాస్, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి, అనుముల గోపాలకృష్ణమూర్తి శర్మ, వరప్రసాద్ శర్మ, డింగరి శేష భవన్ కుమార్, ఉత్సవ విగ్రహ దాతలు నంగునూరు శ్రీనివాస్ సావిత్రి, శ్రీరామలింగేశ్వర సేవా సమితి ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. శివ కళ్యాణానికి పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించి కళ్యాణ క్రతువుకు ముస్తాబు చేశారు.

## నెక్కొండలో సంత్‌సేవాల్ జయంతి వేడుకలు



నెక్కొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

నెక్కొండ పట్టణ కేంద్రంలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం బంజారాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్నారు. నెక్కొండ మండల మాజీ ఎంపీపీ తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ నెంబర్ గటిక అజయ్ కుమార్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సంఘ సేవకులు బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ అని సేవాలాల్ జయంతి సందర్భంగా ఆ మహిమాన్వితుడిని స్మరిస్తూ సాత్ భవాని అమ్మవార్ల కరుణాకటాక్షాలు అందరి పైన ఉండాలని ఆకాంక్షిస్తూ బంజారా సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్ యాదవు, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, రామాలయం కమిటీ మాజీ చైర్మన్ గన్ను కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కౌకొండలో శివరాత్రి వేడుకలు

నడికూడ,ఫిబ్రవరి 15(ప్రభత వార్త)

మండల పరిధిలోని కౌకొండ గ్రామంలోనిఅతిపురాతన శివాలయంతో పాటు మండలంలోని కంటత్మకూర్,నార్లాపూర్,వరికోల్,చర్లపల్లి, రాయపర్తి, పులిగిల్ల, చౌట్పర్తి,గ్రామాల్లో మహాశివరాత్రిని పురస్కరించుకొని వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. మండల కేంద్రంలో వెయ్యేళ్ల చరిత్ర కలిగిన అతిపురాతన శివాలయంలో ఆలయకమిటీ చైర్మన్లు గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రముఖ వేదపండితులు మంత్రాల మధ్య ఉదయం నుండి రాత్రి వరకు వేడుకలు ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు వందల సంఖ్యలో జంటలు మహారుద్రాభిషేకంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం అర్ధరాత్రి లింగోద్భవం సమయంలో భక్తులు మారేడుదళాలను శివలింగంపై పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు నృత్యప్రదర్శన అందరినీఅలరించాయి.శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో కౌకొండ గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ ఆయా చోట్ల సర్పంచ్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలిశెట్టిపెల్లి బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు

### పర్యవేక్షించిన ఎన్ఐటి బృందం

### మంత్రి సీతక్క కృషితో గ్రామస్తుల కల నెరవేర నుంది

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 15:** ఏ టూర్ నాగారం మండలం లోని ఎలి శెట్టి పల్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కృషితో 21 కోట్ల రూపాయల నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించ డంతో ఎలిశెట్టి పల్లి గ్రామ ప్రజల ఎన్నో ఏండ్ల కల సాకారం కానున్నది. బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని ఆదివారం నిట్ బృందం శంకర్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించారు. వర్షాకాలం వచ్చిందంటే ఎలిశెట్టిపెల్లి గ్రామస్తులకు రాకపోకలు నిలిచి పోవడం, ఎన్నో ప్రమాదాలు జరగడం,



ప్రజలు బయట ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి నెల కోవడంతో ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా పరోక్షంగా తెలుసుకున్న మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టితో ఎట్టకేలకు బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రతిపాదనలతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సీతక్క ఆదివాసి బిడ్డగా ఆదివాసుల కష్టాల లలో పాలు పంచుకుంటుందని త్వరలోనే తమ కష్టాలు తీరుతాయని ఆనందం వ్యక్తం చేశారు చేశారు . ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు, డి ఈ నరేష్, ఏఈ నిహిత్ , కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, సర్పంచులు పలక చిన్నన్న, అట్టం రాంబాబు, దేవులపల్లి విజయ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, మాజీ సర్పంచ్ చింత సుమలత రమేష్,సోషల్ మీడియా సోదారి హరీష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుదురుపాక శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కర్నే సత్యం, వాసం రాంబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పడిదాల సారయ్య,చెన్నేం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

### ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఆలయం

### శివనామ స్మరణతో మారు మోగిన ఆలయం

### పోటెత్తిన భక్తజనం



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 15:** మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు రాజకుమార్ ఆధ్వర్యంలో గణపతి పూజ, రుద్రాభిషేకం, క్షీరాభిషేకం,



అర్చనలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11:30 నిమిషాలకు భక్తజన సమూహం నడుమ మంగళ వాయిద్యాలతో సమీపంలోని జంపన్న వాగు నుండి జలాల ను తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. రాత్రి 11:45 నిమిషాలకు వేదమంత్రోత్సరణ లనడుమ పండితులు సిద్ధాంతి బృందం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా భక్తజనం కల్యాణాన్ని తిలకించి తన్మయత్వం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాద్ కమిటీ సభ్యులు ఇరుస వడ్ల కిరణ్, వలస తిరుపతి, రామ్ లాల్, మరియు మాజీ ఉప సర్పంచ్ కర్ల అరుణ, కట్కూరి రాధిక పాలకుర్తి పాపన్న, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## గ్రామీణ ప్రాంతంలోని క్రీడా ప్రతిభను గుర్తించి వెలికి తీయాల్సిన అవసరం ఉంది

### జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్



**నల్గొండ. ప్రభాతవార్త ఫిబ్రవరి. 15** ఆదివారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభను గుర్తించి మండల , జిల్లా , రాష్ట్ర స్థాయి నుంచి ఇంటర్నేషనల్ స్థాయి వరకు తీసు కెళ్లాల్సి న అవసరం ఉందని అన్నారు. గ్రామాల్లో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వేదికలేమి కారణంగా క్రీడాకారులు ముందుకు రాలేక పోతున్నారని, సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఆ ప్రతిభకు మెరుగైన అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ వేదికలపై



జిల్లా పేరు ప్రఖ్యాతులు తీసుకురావచ్చు. ప్రభుత్వం క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు,శిక్షణ, ప్రోత్సాహకాలు అందించేందుకు కట్టుబడి ఉంది. ఈ క్రీడా పోటీల ద్వారా యువతలో జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవన శైలి పెంపొందుతాయని కలెక్టర్ వివరించారు.విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి మరింత ఉన్నత స్థాయికి చేరాలని. నల్గొండ జిల్లాకు రాష్ట్రస్థాయిలో మెడల్ తీసుకురావాలని ఆకాంక్షించారు. వివిధ కోచ్ లు సెక్రటరీలతో మాట్లాడిన కలెక్టర్ విద్యార్థులకు మెరుగైన క్రీడశిక్షణ కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. సీఎం క్రీడా కప్ పోటీలలో భాగంగా హాకీ ,బేస్ బాల్, తైక్వాండో, సైకిలింగ్ ,క్యారం, షూటింగ్ ,సీలింగ్, రోయింగ్, సెన్సింగ్ వంటి పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, క్రీడల కోచ్ లు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## గంగమ్మ దేవాలయంలో ఐఎంఏ అధ్యక్షులు ప్రత్యేక పూజలు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:





మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఐఎంఏ మెట్ పల్లి అధ్యక్షుడు, వెంకటేశ్వర పిల్లల హాస్పిటల్ వైద్యుడు జంగిటి గంగాసాగర్ లావణ్య దంపతులు పట్టణంలోని పెద్ద చెరువు వద్ద గల గంగమ్మ ఆలయంలో ఆదివారం శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం డాక్టర్ గంగాసాగర్ దంపతులతో పాటు బిజెపి నాయకులు లోలపు అనిల్ లను గంగమ్మ దేవాలయ కమిటీ సభ్యులు పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రంజిత్, ఆరుముల్ల రాజయ్య, నర్సయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి గట్టి బందోబస్తు

### మెట్ పల్లి డీఎస్పీ రాములు



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని మెట్ పల్లి డి.ఎస్.పి ఏ రాములు తెలిపారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గ ప్రమాణ స్వీకార ఛాంబర్ ను సిఐ,ఎస్ఐ లతో కలిసి ఆయన పరిశీలించారు. నేడు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, కమిషనర్ టి.మోహన్, డి నాగేశ్వరరావు, మేనేజర్ వెంకటలక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, టిపిఓ రాజేంద్రప్రసాద్, సిఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, ఆర్ ఓ మీర్జా అజ్మతుల్లా, టిపిఎస్ అశోక్, వెంకటేష్, సిబ్బంది ముజీబ్, పాల్గొన్నారు



# రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: వేములవాడ మహా శివరాత్రి జాతర, మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఈ నెల 16వ తేదీ నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అధికారులు వేములవాడ మహా శివరాత్రి జాతర, ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

## శివ నామస్మరణంతో మార్మోగాయి శివాలయాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని శివాలయాలు శివనామస్మరణంతో మార్మోగాయి ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలలో తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరి అభిషేకాలు నిర్వహించారు. శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాగారాలు నిర్వహించారు.

## పశువుల కొట్టం దగ్ధం

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామానికి చెందిన పిట్ల బాలరాజుకు చెందిన పశువుల కొట్టం ఆదివారం దగ్ధమైంది. పెద్ద కాలువ సమీపంలోని బాలరాజు పశువుల కొట్టంలోని గడ్డివాము, ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైంది. అక్కడ ఉన్న రెండు దూడలకు మంటలు అంటుకోగా ఒక దూడ ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు సమాచారం. పశువుల కొట్టం దగ్ధంతో జరిగిన నష్టానికి ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించాల్సిందిగా బాధితుడు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దామెర మండల కేంద్రంలో ఘనంగా శివరాత్రి పూజలు దామేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలు

దామెర ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ):

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దామెర మండల కేంద్రంలోనీ శివాలయంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి భక్తులతో కలిసి అభిషేకం, అర్చనలు చేసి ప్రజలందరూ శాంతి,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ వేడుకల్లో సీనియర్ లాయర్ ముద్దసాని సహోధర్ రెడ్డీ, సర్పంచ్ గరిగే కల్పనా కృష్ణమూర్తి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిళ్ళ రమణ రెడ్డి,దూరిశెట్టి బిక్షపతి, రతన్, భక్తులు పాల్గొన్నారు. సాయంకాలనికి శివరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేసారు.

## కార్మికులంతా ఏకమై హక్కులు సాధించుకోవాలి

ధర్మసాగర్ ఫిబ్రవరి 15( ప్రభాతవార్త )

:ధర్మసాగర్ మండల బి.ఎన్ .ఆర్.కె.ఎస్ సమావేశం కరుణపురం లో ఆదివారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యాతిదిగా బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డ్ గ్రహీత గిన్నారపు మహేందర్ రాష్ట్ర ప్రచారకార్యదర్శి నల్ల స్వామి విచ్చేసి మాట్లాడుతూ కార్మికులంతా ఏకమై కార్మిక హక్కులను కాలరాస్తున్న 44 కార్మిక చట్టాలను సాధించుకోవాలనికేంద్ర ప్రభుత్వం కార్మికులను పట్టించుకోకపోతే ఎంతటి పోరాటానికైనా సిద్ధం కావాలన్నారు భవన నిర్మాణ రంగాల కార్మికులకు అన్యాయం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా చేయడం సిగ్గుచేటు నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మళ్ళీ అమలు చేసారు.

## వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గంభీరావుపేట మండలంలో ఆదివారము శివనామస్మరణ మార్మోగింది. మండలంలోని పలు గ్రామాలలోని శివాలయాలకు ఉదయం నుండే భక్తులు తరలివచ్చి అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని భక్త మార్కండేయ దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు జంగం విద్యాసాగర్, గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారశర్మ లు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అదేవిధంగా స్థానిక రామాలయం సమీపంలోని బ్రహ్మసూత్ర శివాలయంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పెద్ద ఎత్తున అభిషేకాలు నిర్వహించారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు లింగోద్భవ సమయంలో శివునికి అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలలో పాల్గొని జాగారం నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో గోరంటాల వాసి మృతి

గంభీరావుపేట,ప్రభాతవార్త:



మహా శివరాత్రి పర్వదినం విషాదం చోటు చేసుకుంది. ఎల్లారెడ్డిపేట మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి చెందిన రాజయ్య ఆదివారం మృతి చెందాడు. రాజయ్య సైకిల్ పై వస్తుండగా కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుండి వచ్చి సైకిల్ ను ఢీ కొట్టింది. బస్సు ఢీకొట్టడంతో సైకిల్ పై ఉన్న రాజయ్య తలకు తీవ్ర గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. జరిగిన సంఘటన ఎల్లారెడ్డిపేట మండల పరిధి కావడంతో ఆ ప్రాంత పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## కొత్త పురపాలకానికి లోతట్టు సమస్యలు

( పరకాల ప్రభాత వార్త )

పరకాల కొత్త పురపాలక మండలిలోని కొందరు కౌన్సిలర్ లకు లోతట్టు ప్రాంత సమస్యలు ప్రధాన సమస్య కానున్నాయి. ఆ ప్రాంతంలో గత దశాబ్ద కాలంగా సమస్యలు తిష్ట వేసి జనాలను పీడిస్తున్నాయి. నాటి పురపాలకుల్లా! లోతట్టు ప్రాంతంలో వరదలొచ్చి ముంపుకు గురి అయినప్పుడు సందర్శించి ప్రచారం చేసుకోవడానికి పురపాలకానికి ఒక నిధి. అయినా ప్రజల పరిస్థితి అధోగతి. పరకాల పురపాలక పరిధిలోని శ్రీనివాస కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీలు లోతట్టు ప్రాంత దారిద్ర్య పరిధిలోకి వస్తాయి. అసలు విషయానికి వస్తే రెండు దశాబ్దాల కాలంగా ఆ లోతట్టు ప్రాంతాలను మెరుగు పర్చాల్సిన పురపాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేకు చెప్పినా పట్టించుక్కోని దైన్య స్థితి నాలుగు పర్యాయాలుగా కొనసాగుతోంది. చివరికి కమిషనర్,కౌన్సిలర్ కు చెప్పినా పదవికే ప్రాధాన్యత నివ్వడం తప్ప పనులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం విశేషం. తమ ప్రాంత సమస్యలు తీర్చడానికి స్వయంగా ముఖ్యమంత్రియే కావాల్సిన ఆగత్య ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. ఎందుకంటే దోమలు, పాములు, విషకీటకాల భయంతో వారి నివాసాలను వీడి అద్దె ఇండ్లలో ఉండడం నిదర్శనం. ఆ ఇండ్లకు కరెంట్ కూడా ఉచితం కాదు. ఆ నివాసాలకు విద్యుత్ బిల్లు మాత్రం ప్రతి నెల యధావిధిగా వస్తూనే ఉంటుందని పొరుగింటి వారు చెప్పడం గమనార్హం. ఇల్లంతా వెలుగు నింపే దీపం అడుగులో చీకటి అన్న చందంగా లోతట్టు ప్రాంత వాసుల బతుకు అయోమయంగా మారింది.

# సిరిసిల్ల వార్త

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

గంభీరావుపేట,ప్రభాతవార్త



:బంజారా ప్రజల ఆరాధ్య గురువు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని జగదాంబ తండాలో వేడుకలు నిర్వహించారు. సేవాలాల్ జయంతి పురస్కరించుకొని ముందుగా మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బంజారాలకు సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన కృషిని కొనియాడారు. ఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్ అని చెప్పిన మహోన్నత వ్యక్తి సేవలాల్ మహారాజ్ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో జగదాంబ తండా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అజ్మీర సాయి చరణ్ నాయక్, అజ్మీర సురేందర్ నాయక్, భూక్యా సురేంద్రనాయక్, బానోత్ రాజేందర్ నాయక్, అజ్మీరా విగ్నేష్ నాయక్, భూక్యా విట్టల్ నాయక్, అజ్మీరా దేవేందర్ నాయక్ లతోపాటు తండావాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివయ్యను దర్శించుకున్న మాజీ ఎంపిపి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల కేంద్రముతో పాటు ఆయా దేవాలయాల్లో శివరాత్రి జాతర సందర్బంగా మాజీ ఎంపిపి రమణారెడ్డి ఆదివారం పూజలు చేశారు. వల్లంపట్లలో ఉన్న శివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్, మాజీ సర్పంచ్ కట్ట కళాధర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, నాయిని రమేష్, సత్యాచారి, హన్మాండ్లు, మల్లయ్య, రాజిరెడ్డి తదితరులున్నారు.

## సిబిసిఐ ఎస్సీ-బిసి కమిషన్ చైర్మన్‌గా బిషప్ జయరావు పొలిమే

ధర్మసాగర్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

:భారతదేశ కతోలిక పీఠాధిపతుల సమాఖ్య (సీబీసీఐ) ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ వస్తున్న ఎస్సీ-ఎస్టీ కమిషన్ జాతీయ చైర్మన్‌గా బిషప్ జయ రావు పొలిమేర ఎన్నిక కావడం హర్షణీయమని స్థానికులు పేర్కొన్నారు. వరంగల్‌కు పట్టణానికి చెందిన ధర్మసాగర్ ముద్దుబిడ్డ, ప్రస్తుతం ఏలూరు పీఠాధిపతిగా సేవలందిస్తున్న ఆయనను ఈ కీలక బాధ్యతలకు ఎన్నుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ పునీత అంతోని వారి దేవాలయంలో విచారణ గురువులు ఫాదర్ జోజిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గురువులు, మఠవాసులు, సంఘ పెద్దలు, సంఘస్తులు కలిసి బిషప్ జయరావు పొలిమేరను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పేదల పట్ల ఆయనకు ఉన్న సేవాభావం, వినయం దేశవ్యాప్తంగా మరింత విస్తరించాలని ఆకాంక్షి ంచారు. అదేవిధంగా హైదరాబాద్ అతిమేత్రసనానికి చెందిన పూల అంతోని భారతదేశ పీఠాధిపతుల సమాఖ్య సారథిగా ఎన్నుకోవడం పట్ల కూడా ఆనందం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. తనను సన్మానించిన అందరికీ బిషప్ జయరావు పొలిమేర దైవార్చన నిర్వహించి దైవదీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో గురువులు, మఠవాసులు, సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాబితాపూర్‌లో ఆధ్యాత్మిక శోభ

## మానవ రూప శివుడికి ప్రత్యేక పూజలు

## వైభవంగా నంది విగ్రహ ప్రతిష్టాపన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.గ్రామంలోని రెండు ప్రధాన శివాలయాల్లో భక్తుల రద్దీ నెలకొనగా, ఆదివారం నిర్వహించిన విశేష పూజా కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి.దక్షి ణ భారతంలోనే అరుదైన నర రూప శివుడుజాబితాపూర్ గ్రామంలోని!!విరూపాక్షేశ్వర ఆలయం తన ప్రత్యేకతతో భక్తులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.సాధారణంగా లింగ రూపంలో ఉండే శివుడు ఇక్క!!డమానవ రూపంలో!!కొలువుదీరడం ఈ ఆలయ విశిష్టత.



జటాజూటం,గంగమ్మ, చంద్రవంకతో కూడిన ఈ అరుదైన విరూపాక్షుడిని దర్శించుకుంటే పుణ్యఫలం లభిస్తుందని భక్తుల నమ్మకం. శివరాత్రి వేళ ఈ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం గ్రామస్తుల సహకారంతో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం నంది విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.వేద మంత్రోచ్ఛారణల మధ్య, శాస్త్రోక్తంగా నంది విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రాణ ప్రతిష్ట చేశారు.ఈ వేడుకలో గ్రామ సర్పంచ్!! పోన్నెట్టి మహేష్,ఉప సర్పంచ్!! మారిశెట్టి లక్ష్మణ్,ధర్మారం సర్పంచ్!! పరమల సుమలత మల్లేష్!!ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.మహాశివరాత్రి సందర్భంగా జాబితాపూర్ గ్రామంలో భక్తి పాటలు,శివనామ స్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు తీర్థప్రసాదాలు, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ అరుదైన శివుడిని దర్శించుకునేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండే కాకుండా పొరుగు ప్రాంతాల నుండి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు.

# జగిత్యాల వార్త

## బీర్ పూర్ మండలం లో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రంగసాగర్ గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం, గొప్ప సంఘ సంస్కర్త సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బంజారా సమాజంలో ఉన్న అజ్ఞానం, మూఢనమ్మకాలు మరియు



మద్యపానం వంటి దురాచారాలను నిర్మూలించడానికి ఆయన ఎంతో కృషి చేశారనీ జంతు బలులను తీవ్రంగా వ్యతిరేకించి, అహింసా మార్గంలో జీవించాలని బోధించారనీ తెలిపారు.వందల ఏళ్ల క్రితమే మహిళలకు సమాన గౌరవం ఇవ్వాలని, వారిని గౌరవించాలని సమాజానికి పిలుపునిచ్చారనీ, మత మార్పిడులను అడ్డుకుంటూ, సనాతన ధర్మం మరియు బంజారా సంస్కృతిని కాపాడటంలో కీలక పాత్ర పోషించారనీ తెలిపారు.అంతేకాకుండా అడవులను, వన్యప్రాణులను రక్షి ంచడం మానవ విధి అని చాటిచెప్పారనీ భవిష్యత్తులో "నీళ్లను డబ్బుతో కొనే రోజులు వస్తాయి", "ఎడ్లు లేకుండానే బండ్లు (వాహనాలు) నడుస్తాయి" అని ఆయన ఆనాడే ఊహించి చెప్పారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగసాగర్ గ్రామ సర్పంచ్ బోడ సాగర్ మరియు తండా నాయక్ నాగవత్ రవీందర్, అజ్మీర్ తేజ నాయక్, అజ్మీర తులసీరామ్, మరియు తండావాసులు హాజరయ్యారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు ఆచరణలోకి తేవాలి

### గంగరాంతండా అభివృద్ధికి ప్రాధాన్యం

### మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:





శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని గంగరాంతండా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం ఆధ్యాత్మిక ఉత్సాహంతో సాగింది. జయంతి వేడుకలు సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో కొనసాగాయి. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ బంజారా సమాజానికి కేవలం ఆధ్యాత్మిక నాయకుడే కాకుండా సామాజిక సంస్కర్త అని పేర్కొన్నారు. ఆయన బోధించిన ఐక్యత, క్రమశిక్షణ, సేవాభావం ప్రతి కుటుంబంలో ఆచరణలోకి రావాలని సూచించారు. యువత సేవాలాల్ స్ఫూర్తితో ముందుకు సాగితే తండాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గంగరాంతండాలోని తాగునీటి సమస్య, విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, యూబిఐ మేనేజర్ సంజీవ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ కొడిమ్యాల రాజ నర్సింగరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, గ్రామ సర్పంచ్ వినోద్ నాయక్, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, తండా వాసులు పాల్గొన్నారు.

## కళ్యాణ వైభోగమే

### కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

ప్రభాత వార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని వివిధ గ్రామాలలో కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా కళ్యాణం కమనీయం శివపార్వతుల వైభోగం అని శివపార్వతుల కళ్యాణ వేడుకను కమనీయంగా రమణీయంగా కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా ఆదివారం రోజు నిర్వహించారు. మండలంలోని బీర్ పూర్ దేవస్థానంలో ,తుంగూరు గ్రామంలోని శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో, మరియు తుంగూరు పురాతన శివాలయంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు.ఆలయ ఆవరణం గుట్ట కింది కళ్యాణమండపంలో ప్రత్యేకంగా వివిధ రకాల పువ్వులతో పెళ్లి పందిరిలు ఏర్పాటు చేసి వేద పండితులు వేద బ్రాహ్మణోత్తములు మధ్య మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ ఉత్సవం నిర్వహించారు. తలంబ్రాలు కార్యక్రమం ఎల్ల పండుగగా వేలది మంది భక్తులు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని చూసి ఆనందించారు. కళ్యాణ మండపంలో గుడి పరిసరాలు అన్నిచోట్ల శివనామస్మరణతో మారుమోగింది.భక్తులంతా మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాగారంతో భగవంతుని నామస్మరణతో తరించిపోయారు. కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్వామివారి రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ కిషన్, వైస్ చైర్మన్ సంతోష్ రావు మరియు కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు.గ్రామాలలోని యువకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని శ్రీగుట్టరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆలయంలో మహాదేవునికి భక్తుల స్వహస్తాలతో పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయం ప్రత్యేకంగా అలంకరించిన మండపంలోశివపార్వతుల స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆసీనులు చేసి ప్రత్యేకంగా పలు పుష్పాలతో చక్కగా అలంకరించి స్వామిఅమ్మవార్ల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు గుంటి జగదీశ్వర్ ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణానికి విశేష సంఖ్యలు భక్తులు మహిళలు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి నేర్దానంద భరితులైయారు. అనంతరం భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని మహిళలు ఒడి బియ్యాన్ని సమర్పించారు. విచ్చేసిన భక్తులకు స్వామి అమ్మవార్ల కళ్యాణ అక్షంతలను అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు

## కన్న తండ్రిని గెంటేసిన కూతురు

### ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్

### అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన వొద్దెనపెల్లి రాజయ్య (76) అనే వృద్ధ తండ్రిని కన్న కూతురు సుశీల, అల్లుడు రమణలు శనివారం రాత్రి తిట్టి బలవంతంగా ఇంట్లోంచి గెంటివేశారు.ధీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి ఆదివారం ఉదయమే కూతురు, అల్లుడిని సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ కార్యాలయా నికి హరి అశోక్ కుమార్ పిలిపించి తండ్రి భూములు, ఇల్లు పట్టా చేయించుకొని, పోషించక గెంటి వేసిన విషయం లో తీవ్రంగా మందలించారు. వృద్ధ తల్లి దండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం ఆ భూములు, ఇల్లు తండ్రి పేరిట చేయిస్తామని, 6 మాసాల జైలు శిక్ష వేయిస్తామని హెచ్చరించారు.కౌన్సిలింగ్ మేరకు ఇక ముందు వెళ్లగొట్టమని, పోషణ, వైద్య ఖర్చులు పెట్టుతూ సంరక్షి స్తామని అసోసియేషన్ కు ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధుని వారి ఇంటికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రతినిధులు గౌరి శెట్టి విశ్వ నాథము, వెల్ముల ప్రకాష్ రావు, పి. సి. హన్మంత్ రెడ్డి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సాయం అందజేత

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన మల్లం కుమార్ స్వామి ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఆర్థికంగా,



మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్లిష్ట పరిస్థితిలో వారి కుటుంబానికి జీవన అవసరాల కోసం ఒక నెల రోజులకు సరిపడే విధంగా వంట సామాగ్రిని గ్రామానికి చెందిన యువకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సమాజం ముందుకు వచ్చి బాధిత కుటుంబాలకు అండగా నిలవడం మనందరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. చిగురుమామిడి మండలంలోని యువకులు, సామాజిక స్పృహ కలిగిన ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆ పేద కుటుంబానికి ఆర్థికంగా, నైతికంగా సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మన చిన్న సహాయం వారికి పెద్ద భరోసాగా మారుతుందని తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కార్పోరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లతో పాటు ఎన్నికల కోడ్ అమలునేపథ్యంలో కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. అధికారులు అందరూ ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు..

## రామంచ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విహారయాత్ర

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం రామంచ గ్రామ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను విహార యాత్రకు పంపించారు. ఇట్టి విహార యాత్రలో కొలనుపాక జైన మందిరం, యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సందర్శనకై తరలి వెళ్లారు.విహార యాత్ర ప్రయాణ నిమిత్తం బస్ సౌకర్యం కల్పించిన సర్పంచ్ కిషన్ రెడ్డి, భోజన వసతి కల్పించిన వదో వార్డు సభ్యులు సంపత్ గార్లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని సర్వంగ స్వంతరంగా అలంకరించారు. భక్తులు కుటుంబ







సమేతంగా ఉదయం పూర్వము నుండే ఆలయాలు చేరుకొని పరమశివునికి అభిషేకాలు నిర్వహించారు. పరమశివుని నామస్మరణతో ఆలయాలను మారుమోగాయి శివుడు మంగళకరుడు అన్ని శుభాలను కలుగజేస్తాడని అభిషేక ప్రియుడు కనుకనే పరమశివునికి కి నిరంతరం అభిషేకాలు నిర్వహిస్తాము అభిషేకాలతోనే ప్రీతి పొందిన స్వామి వారు భక్తుల ఇష్టక కామితార్థాలను నెరవేరుస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం తెలిపారు. చిన్న పెద్ద తేడా లేకుండా యువకులు మహిళలు భక్తులు దేవాలయాల్లో అధిక సంఖ్యలో పాల్గొని శివునికి పూజలు నిర్వహించి తులసీదళాలు సమర్పించి పంచామృతాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం టెంకాయలు కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బద్ది పోచమ్మ ఆలయంలో ఇన్‌చార్జి కలెక్టర్ పూజలు

### లడ్డూ ప్రసాదం కౌంటర్ల పరిశీలన

వేములవాడ, ప్రభాతవార్త:

మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలోని బద్దిపోచమ్మ ఆలయంలో ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం పూజలు చేశారు. అమ్మ వారిని దర్శించుకుని పూజలు చేయగా, ఆలయ అర్చకులు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి.. ఆశీర్వదించారు. అనంతరం ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన లడ్డూ ప్రసాదం కౌంటర్లను పరిశీలించారు. పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు.



# కరీంనగర్ వార్త

## సంత్ సేవాలాల్ 287 జయంతి

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

గిరిజనులు సంత్ సేవాలాల్ ఆదర్శంగా తీసుకొని విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించాలని శాతవాహన జేఏసీ విద్యార్థి నాయకుడు నేనావత్ విఠల్ అన్నారు. ఆదివారం సంత్ సేవాలాల్ 287 జయంతి సందర్భంగా ఉత్సవాలను శాతవాహన యూనివర్సిటీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన అభివృద్ధి కి నిధులు కేటాయించాలని కోరారు. విద్యార్థి



నాయకుడు కరికె మహేష్ మాట్లాడుతూ గిరిజనులపై రోజు రోజుకు దాడులు, వివక్షత పెరుగుతుందని, విశ్వవిద్యాలయల్లో గిరిజనుల సంఖ్య తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అణచివేతను రూపు మాపేందుకు ప్రభుత్వం కార్యక్రమాలను చేపట్టాలని, గిరిజనులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు దిలీప్, రాహుల్, అనిల్,ఉష, శ్రావని, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ముల్కనూర్ లో నిరుపయోగంగా ప్రభుత్వ భవనం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ సమీపంలో గత కొన్నేళ్ల కింద నిర్మించిన ఈ ప్రభుత్వ భవనం నేటికీ



నిరుపయోగంగా ఉంది. లక్షలాది రూపాయలు వెచ్చించి లక్షణంగా వదిలేశారు. సంవత్సరాలు మారుతున్నాయి, ప్రజాప్రతినిధులు మారుతున్నారు కానీ ఈ ప్రభుత్వ భవనానికి మాత్రం విముక్తి కలగడం లేదు. ఎందుకు నిర్మించారు? ఎవరికోసం నిర్మించారు? ఎందుకు వదిలివేశారు అని చిన్న ముల్కనూర్ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా నిర్మాణం పూర్తి అయి నిరుపయోగంగా ఉన్న ఈ భవనానికి సంబంధించిన వివరాలు సేకరించి వినియోగంలోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు..

### వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త:

రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ ఈసీ) నిబంధనల మేరకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం చేస్తున్న ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశ మందిరంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం.. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, అధికారులు శ్రీనివాసాచారి, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో చైర్మన్, వైస్ చైర్మన్‌ల పరోక్ష ఎన్నికలు..

## జమ్మికుంటలో.. హైటెన్షన్... హుజూరాబాద్‌లో నో టెన్షన్..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో ఈ నెల 11 బుధవారం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలు సజావుగా జరిగినప్పటికి 13వ తేది శుక్రవారం రోజున హుజూరాబాద్, జమ్మికుంటలో జరిగిన ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో హుజురాబాద్‌లో లెక్కింపు కార్యక్రమంలో ఎన్నికల అదికారుల నిర్లక్ష్యం వల్ల పలు తప్పిదాలు జరుగగా, జమ్మికుంట మున్సిపాలిటీలో ఓట్ల లెక్కింపు అయిన అనంతరం స్వతంత్ర్య అభ్యర్థులను కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నేతలు వారి వెంట తీసుకవెళ్లడానికి ఇరువర్గాల మధ్య వాడివేడిగానే ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈ జరిగిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకున్న ఎన్నికల అధికార యంత్రాంగం పోలీసు యంత్రాంగం రెండు చోట్ల అప్రమత్తమయ్యాయి. సోమవారం జరుగునున్న ఎన్నికలలో హుజురాబాద్ మున్సిపాలిటీలో సరిపడ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎంపిక సజావుగానే జరుగనుంది. జమ్మికుంట మున్సిపాలిటీలో ఎన్నికల లెక్కింపు నాటి నుండి ఇక్కడ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న అధిపత్యపోరులో బిజెపి, ఇతర స్వతంత్ర్య అభ్యర్థులు సతమతమవుతున్నారు. ఇప్పటికే 13వ తేదినాడే పట్టణాలు దాటి రాజకీయ శిబిరాలకు తరలిపోయిన గెలుపొందిన కౌన్సిలర్లు సోమవారం ఉదయం 10.00గంటలకు సంబంధిత మున్సిపాలిటీలకు హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాలకు రావల్సి ఉంది. జమ్మికుంట మున్సిపాలిటీలో 12 స్థానాలను కైవసం చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ, 10స్థానాలు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీల కౌన్సిలర్లు రాజకీయ ఎత్తుగడలతో ఒకరు బిజెపి నేతలను వారి పార్టీలోకి ఆహ్వానిస్తే.. మరో పార్టీలోని వారు స్వతంత్ర్యులను వారి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం ఉదయం వరకు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ శిబిరాలలో ఎవరు మున్సిపల్ చైర్మన్‌గిరి కైవసం చేసుకుంటారోనన్న ఉత్కంఠతో ఇరుపార్టీల మధ్య ఉండే మహాశివరాత్రి పర్వదినాన కాంగ్రెస్ శిబిరంలో ఉన్న ఒక స్వతంత్ర్య అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ శిబిరానికి వెళ్లినట్లు రెండు పట్టణాలలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ సంఘటన నిజమైతే.. ఇరు రాజకీయ పార్టీల మధ్య రాజకీయ బలా బలాలు సరిసమానంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఉంటుండడంతో రెండు పార్టీల అధిష్టానాలు సందిగ్దంలో పడినట్లు తెలుస్తుంది. జమ్మికుంట మున్సిపాలిటీలో గెలుపొందిన 30మంది కౌన్సిలర్లు అసలు సోమవారం మున్సిపాలటీకి వస్తారా..? ఇంతకి రారా..? అన్న హైటెన్షన్‌లో రాజకీయ పార్టీలతో పాటు ఎన్నికల యంత్రాంగం పోలీస్ యంత్రాంగం టెన్షన్.. టెన్షన్‌గా ఆలోచినలు చేస్తున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అధిష్టానాలు బిజెపి పార్టీ తరుపున గెలుపొందిన నలుగురు కౌన్సిలర్ల సహాకారం కోసం పడిగాపులు కాస్తున్నారు. ఇంతకి ఈ బిజెపి కౌన్సిలర్లకు వారి పార్టీ అధిష్టానం నుండి ఎవరికి మద్దతు ఇస్తారో.. ఇంత వరకు స్పష్టత లేదు. అయినప్పటికి మా బిఆర్ఎస్ పార్టీకే బిజెపి మద్దతు ఉందంటూ వారు అంటుండగా... లేదు.. లేదు.. కాంగ్రెస్ పార్టీకి ఓ ఇద్దరు బిజెపి వార్డు కౌన్సిలర్లు వచ్చి మద్దతు ఇస్తారని సరైన సమయంలో ఎన్నికల జరిగే హాల్‌లో చేయిలేపుతారని కాంగ్రెస్ పార్టీ నేతలు బాహటంగా చెప్పుకుంటున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. కాంగ్రెస్ పార్టీ శిబిరం నుండి స్వతంత్ర్య అభ్యర్థి ఒకరు జంప్ జిలానిగా మారడంతో ఆ పార్టీ జీర్ణంచుకోలేకపోతుంది. ఈ జంపింగ్ వెనుక తమ పార్టీలోని అంతర్గత కోవర్టులు ఎవరని వారిలో వారే వెతుకుంటున్నారు. ఏదిఏమైనప్పటికి హుజురాబాద్‌లో సవ్యంగా ఎన్నిక జరుగనుంది. జమ్మికుంట మున్సిపాలిటీలో జరుగుతుందా..? వాయిదా పడనుందా..? అంత టెన్షన్.. హైటెన్షన్.. హుజురాబాద్‌లో నో టెన్షన్..




# హుజూరాబాద్ వార్త

## వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

### -- శైవక్షేత్రాలలో పోటెత్తిన భక్తులు...

కమలాపూర్, ప్రభాత వార్త:





కమలాపూర్ మండల కేంద్రంలోని నాలుగు శివాలయాలు అయిన గూడూరు, మాదన్నపేట, మర్రిపల్లిగూడెం, గూనిపర్తి, ఉప్పల్ శివాలయాలు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి ఆలయాలకు వెళ్లి శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు ఓం నమః శివాయ... శివనామస్మరణతో మార్మోగాయి. శివభక్తులు తమ పాపాలను పోగొట్టుకునేందుకు శివాలయాలకు తరలివచ్చారు. శివునికి అభిషేకాలు, బిల్వదళాలతో పూజలు నిర్వహించారు. శివరాత్రి పండుగ శివభక్తులకు పవిత్రమైన పండుగ. ఈ రోజున శివాలయంలో జరిగే వేడుకల్లో పాల్గొని శివుడిని ప్రార్థించడం వలన మనకు శాంతి, సుఖం, సమృద్ధి కలుగుతాయి అని భక్తుల నమ్మకం. మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం, పానీయాలు అందజేశారు.

## ఘనంగా శివ పార్వతుల కళ్యాణం

ధర్మసాగర్ ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త ):

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో ముఖ్యనాథస్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది.ఆదివారం ఉదయం నుండి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించగా రాత్రి శివపార్వతుల కళ్యాణం జరిగింది. కార్యక్రమం ముప్పారం గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్ ఆధ్వర్యంలో జరిగింది.జిల్లా నలుమూల నుండి భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త సత్య మూర్తి, ఎంపీడీవో అనిల్, పోలీస్ శాఖ సిఐ శ్రీధర్ పూజల్లో పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణం లో తాళ్ల పెల్లి శోభ శ్రీను, గొట్టుముక్కల పద్మావతి సురేష్, కూరపాటి రాధిక రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై, భక్తిశ్రద్ధలతో కళ్యాణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ముఖ్యనాథస్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉపసర్పంచ్ కుమారస్వామి గౌడ్, గ్రామ దేవాదాయ బాధ్యులు శోభ ,.ఆలయ ట్రస్ట్ చైర్మెన్ కొన్నె రవీందర రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి సంపత్, చేరాలు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు...

## - వీణవంక, నర్సింగాపూర్ లో వైభవంగా శివపార్వతుల కల్యాణం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని శివాలయములో మండలములోని నర్సింగాపూర్ లోని ఉమా మహేశ్వర ఆలయముతో పాటు మండలములోని పలు గ్రామాల్లోని శివాలయాల్లో ఆదివారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి శివుణ్ణి దర్శించుకోవడంతో ఆలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. కాగా మండల కేంద్రంలోని శివాలయములో వేద పండితుడు జగదీశ్వర శర్మ మంత్రోచ్ఛరణలతో రుద్రాభిషేకం జరుగగా, రుద్రాభిషేకము పూజలో సుమారు రెండు వందల జంటలు పాల్గొన్నాయి. ఈ అభిషేక కార్యక్రమములో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్ లతో తదితరులు పాల్గొన్నారు.

**-- వైభవంగా శివపార్వతుల కల్యాణం...**



వీణవంక మండల కేంద్రంలోని శివాలయం, నర్సింగాపూర్ గ్రామములోని మహేశ్వర ఆలయములో ఆదివారం రాత్రి శివ పార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కల్యాణానికి ఆలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీనివాస్ పట్టు వస్త్రాలు సమర్పించగా, డప్పు చప్పుళ్ళు, మంగళ వాయిద్యాల నడుమ వేద పండితుడు గూడ జగదీశ్వర శర్మ మంత్రోచ్ఛరణల మధ్య వారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్, జడల రమేష్, మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్ లతో పాటు ఆయా గ్రామస్థలతో పాటు ప్రముఖులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణలతో మారు మోగిన ఆలయం

### ఆలయంలో పోటెత్తిన భక్తులు

నర్సింహుల పేట ఫిబ్రవరి 15ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శివరాత్రి వేడుకలు సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో ఆదివారం ఉదయం నుండి ఆలయం భక్తులతో కిరకిటలాడుతూ శివ నామస్మరణలతో మండల కేంద్రం మారుమోగింది ఈ సందర్భంగా శివాలయంలో ఉదయం నుండి భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు అర్చనలు పాటు ఆలయంలో రాత్రి ఎనిమిది గంటలకు శివ పార్వతి కళ్యాణాన్ని ఆలయ వ్యవస్థాపకులు అన్న వర్జాల సూర్య ప్రకాష్ అర్చకులు దేవేంద్ర శర్మ ఆధ్వర్యంలో కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొల్లం రమేష్ లక్ష్మీ మనారాయణ రెడ్డి కనకం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హరహర మహాదేవ శంభో శంకర శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయం

**స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం**

**వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఆదిదంపతుల కళ్యాణం**





**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తిభావంతో పరవశించిపోయింది. శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా, అంగరంగ వైభవంగా నిర్వహించబడగా, ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులలో మెరిసిపోతూ పండుగ వాతావరణానికి మరింత కలర్ తీసుకొచ్చారు. పట్టుచీరలు, ఆభరణాలతో అలంకరించుకున్న మహిళలు భక్తిశ్రద్ధలతో శివయ్యకు పూజలు నిర్వహించగా, రంగురంగుల లంగాఓణీలు, కుర్తా పైజామాలు ధరించిన చిన్నారుల సందడితో ఆలయ పరిసరాలు కళకళలాడాయి. ఈ వేడుకలో ప్రతి ఒక్కరూ తమ తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ముస్తాబై శివ పార్వతుల కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. తెల్లవారుజాము నుండే ఆలయ అర్చకులు స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించగా, భక్తుల శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక మారుమ్రోగింది. రంగురంగుల పుష్పాలు, విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబైన ఆలయం శోభాయమానంగా దర్శనమివ్వగా, కళ్యాణ వేడుకలో భాగంగా నిర్వహించిన క్రతువులు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టాల మల్లేశం ఆధ్వర్యంలో సర్పంచులు పాటకుల అనూష, దండే వెంకటేశ్వర్లు, తొగరు శ్రీనివాస్, నాంపల్లి సంపత్ కుమార్ తమ సేవలను అందించగా, ఉప సర్పంచులు కొప్పుల మహేష్, దావు సంపత్ రెడ్డి సహా కమిటీ సభ్యులు దేవసాని శంకరయ్య, వజ్ర రెడ్డి, బెజ్జంకి రమేష్, వెంకటరమణ, బండి రాజయ్య, మేర శ్రీనివాస్, బండి స్వామి, పాటకుల అనిల్ తదితరులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయగా, తీర్థప్రసాద వితరణతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. పరమశివుని అనుగ్రహం కోసం భక్తులు బారులు తీరి దర్శనం చేసుకోవడంతో జూలపల్లి ఒక పుణ్యక్షేత్రాన్ని తలపించింది. మంగళవాయిద్యాలు, వేద మంత్రాల సాక్షిగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవం ప్రతి ఒక్కరి హృదయాలను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. చివరగా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వేడుకను అత్యంత విజయవంతంగా ముగించారు.

# పెద్దపల్లి వార్త



## రాష్ట్రస్థాయి సీఎం కప్ బేస్ బాల్ పోటీలకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ఎంపిక



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ కేంద్రంగా ఆదివారం నిర్వహించిన సీఎం కప్ 2025 జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీలలో పెద్దపల్లిలోని గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు జె. సాత్విక, ఏ. లాస్య ప్రియ, జి. వెన్నెల అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 16 నుండి 20 వరకు హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పెద్దపల్లి జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు పి. వెంకట ఉమాపతి, పెద్దపల్లి టగ్ ఆఫ్ వార్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆలేటి సంపత్, పెద్దపల్లి జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రెటరీ వాసు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. విద్యార్థుల విజయానికి గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ చాటి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్ విద్యార్థులకుఅభినందనలు తెలియజేశారు.

## మార్మోగిన శివనామ స్మరణం



**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా**

మ్తండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం మహాశివరాత్రికి గ్రామాలలోని శివాలయాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు ఆయా గ్రామాలలో ఉన్న శివాలయాలలో అర్చకులు అభిషేకాలతో శివనామస్మరణం మారింది ఇందులో భాగంగా మండల కేంద్రంలోని పాండవుల గుట్ట పైన శ్రీ విరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబ దేవి కళ్యాణ మహోత్సవం ఘనంగా ఆశ్ర మ పిఠాధిపతులు శ్రీ రాజమోళీశ్వర స్వాములు ప్రత్యక్ష పర్యవేక్షణ లో నిర్వహించారు వేద పండితులు గోవర్ధనశాస్త్రి పాఠశాల విద్యార్థి బృందం చేత వైదిక నిర్వహణ జరిపించారు... ఈ కార్యక్రమం లో భక్తులు ఆలయ కమిటీ పాల్గొన్నారు

# క్యాథ్‌ల్యాబ్ టెండర్ల రద్దుకు డిమాండ్

**ఎల్-I విధానం కార్మికుల ప్రాణాలకు ముప్పు: రాజారెడ్డి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి కార్మికుల వైద్య భద్రతకు సంబంధించి గోదావరిఖని ఏరియా ఆస్పత్రిలో పీపీపీ పద్ధతిలో నిర్వహించ తలపెట్టిన క్యాథ్‌ల్యాబ్ కాంట్రాక్టు టెండర్లను వెంటనే రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఎల్–1 (తక్కువ ధర) టెండర్ల పేరిట కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడొద్దని ఆయన హెచ్చరించారు. ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించిన కీలక ప్రాజెక్టును కేవలం తక్కువ ధర ఆధారంగా ప్రైవేటు కార్పొరేట్ ఆస్పత్రులకు అప్పగించడం అనాలోచిత చర్య అని రాజారెడ్డి విమర్శించారు. బొగ్గు రవాణా, ఓబీ తవ్వకాలు, రహదారుల నిర్మాణం వంటి పనుల్లో లెస్ టెండర్లు అమలు చేసినా, వైద్య సేవల విషయంలో అదే విధానం అనుసరించడం సరికాదన్నారు. ఆరోగ్య రంగంలో నాణ్యతే ప్రధాన ప్రమాణమవ్వాలన్నారు. ఎంత ఖర్చైనా సంస్థే భరించాలి ఏటా వేల కోట్ల లాభాలు ఆర్జిస్తున్న సింగరేణి సంస్థలో కీలక భాగస్వాములైన కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వెనుకంజ వేయరాదని ఆయన స్పష్టం చేశారు. తక్కువ రేటుకు టెండర్ వేసిన ప్రైవేటు ఆస్పత్రులు కార్మిక కుటుంబాలకు మెరుగైన చికిత్స అందించలేవన్నారు. పూర్తి స్థాయి కార్డియాలజీ విభాగం, అనుభవజ్ఞులైన వైద్యులు, అవసరమైన సిబ్బందిని నియమించుకొని సంస్థే స్వయంగా క్యాథ్‌ల్యాబ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనుభవ లేమి ప్రమాదకరం కార్డియాలజీ విభాగంలో అనుభవం లేని ఆస్పత్రులకు బాధ్యతలు అప్పగించడం సింగరేణి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఆర్థోపెడిక్ విభాగంలో పేరున్న ఆస్పత్రికి కార్డియాలజీ సేవలు అప్పగించడం సరికాదన్నారు. అనుభవం లేని సంస్థలకు ఎల్–1 టెండర్ ఎలా కేటాయించారో యాజమాన్యం వెల్లడించాలని కోరారు. కార్మికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అదనపు ఆర్థిక భారం కంపెనీ నిర్వహణ కోసం నిర్మించిన భవనాలను కూల్చివేసి ప్రైవేటు సంస్థల సూచనల మేరకు పునర్నిర్మాణాలు చేపట్టడం వెనుక ఎవరి స్వార్థం ఉందని రాజారెడ్డి ప్రశ్నించారు. దీని వల్ల కంపెనీపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. ఇప్పటివరకు కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన సంస్థ, ప్రాణాలకు సంబంధించిన అంశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. క్యాథ్‌ల్యాబ్ టెండర్ల ప్రక్రియలో ఎంతమంది పాల్గొన్నారు, ఎంత మొత్తానికి టెండర్లు వేశారు, ఏ ఆస్పత్రులకు కేటాయించారు, పారదర్శకత ఎలా పాటించారు అనే వివరాలను యాజమాన్యం వెల్లడించాలని డిమాండ్ చేశారు. బకాయిల వసూళ్లలో విఫలంగత, ప్రస్తుత ప్రభుత్వాల నుంచి సింగరేణికి రావాల్సిన సుమారు రూ.50 వేల కోట్ల బకాయిలను వసూలు చేయడంలో యాజమాన్యం విఫలమైందని ఆయన విమర్శించారు. సంవత్సరానికి రూ.6 వేల కోట్ల లాభాలు ఆర్జిస్తున్న సంస్థ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడం ఏందుకని ప్రశ్నించారు. రావాల్సిన బకాయిలను వెంటనే వసూలు చేసి కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ గౌరవ అధ్యక్షుడు అరపెల్లి రాజమోళి, అధ్యక్ష కార్యదర్శులు వంగల శివరామిరెడ్డి, మెండె శ్రీనివాస్, దుర్గాప్రసాద్, కొమ్మ రమేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో మహా శివరాత్రి వేడుకలు

**కిటకిటలాడుతున్న శైవక్షేత్రాలు**

**శివనామస్మరణతో మార్మోగిన పట్టణం**

**గోదావరిఖని ,ప్రభాతవార్త;**

మహా శివరాత్రి సందర్భంగా రామగుండం ప్రాంతమంతా ఆధ్యాత్మికోత్సాహంతో కళకళలాడుతోంది. వేకువజాము నుంచే పట్టణంలోని ప్రధాన శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. "ఓం నమః శివాయ" నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగిపోతుండగా, ఎక్కడ చూసినా భక్తి పరవశమే కన్పిస్తోంది. రామగుండం పట్టణంతో పాటు గోదావరిఖని, యైటింక్లైన్ కాలనీ పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తెల్లవారుజామునే ఆలయాలకు తరలివచ్చారు. ముఖ్యంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం ప్రత్యేక దర్శన మార్గాలు, తాగునీరు, ప్రసాదాల పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పురోహితుల ఆధ్వర్యంలో రుద్రాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లింగార్చనలు ఘనంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, గంగాజలం, బిల్వదళాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించగా, భక్తులు హరహర మహాదేవ్ నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. మహిళలు దీపారాధనలు చేస్తూ కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు. శివరాత్రి ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు రాత్రంతా జాగరణ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. భజన మండళ్లు శివతాండవ స్తోత్రాలు, లింగాష్టకం, రుద్రం పారాయణం చేస్తూ భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తుతున్నాయి. యువత కూడా పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయ ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. రాత్రి ప్రత్యేక శివపార్వతి కల్యాణం, లింగోద్భవ మహోత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థాన అధికారులు వెల్లడించారు. మొత్తానికి రామగుండం కేంద్రంగా మహా శివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. శివభక్తుల సందడితో పట్టణం అంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. "శివాయ నమః" నినాదాలతో ఆధ్యాత్మిక కాంతి విరాజిల్లుతోంది.



# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాత వార్త:

మండలం లోని కొండన్నపల్లి సహస్ర లింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సందర్భంగా ఆలయ పురోహితులు, నిర్వాహకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ తో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించి, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహాశివుని ఆశీర్వాదంతో చొప్పదండి నియోజకవర్గం



అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,సర్పంచ్లు సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సర్పంచులు రెండ్ల శ్రీనివాస్, కాదరి హారిక కనుకయ్య, వేముల భాస్కర్,వడాల భాగ్యలక్ష్మి మ్మ రాజన్న ,రామిడి రాజిరెడ్డి, సాగి అజయ్ రావు,తూం రాజు, వేముల అంజి,చందు ,మేర్గ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు

రామడుగు, ప్రభాతవార్త:



సీఎం కప్ జిల్లాస్థాయి పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటినట్లు పాఠశాల పాఠశాల కరస్పాండెంట్ ట్రస్మ జిల్లా నాయకులు ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన అండర్-29 విభాగం తైక్వాండో పోటీల్లో ఎస్.మణిచరణ్ సిల్వర్ మెడల్, చెస్ జూనియర్ విభాగంలో ఎం.నిహారిక సిల్వర్ మెడల్ సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో కూడా రాణించాలని ఆకాంక్షి ంచారు.

## నేడు పురపాలక సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పురపాలక సంఘం లో నూతనంగా ఎన్నికైన పురపాలక సంఘం సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి మనోహ మనోహర్ తెలిపారు ఈనెల 11న పురపాలక సంఘం ఎన్నికలను నిర్వహించి ఈనెల 13న ఎన్నికల ఫలితాలను ప్రకటించామని ఆ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల ప్రమాణ స్వీకారం చెప్పాలని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 11 గంటలకు ఉంటుందని సభ్యులందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు 12 గంటల 30 నిమిషాలకు చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక పరోక్ష పద్ధతిలో ఎన్నుకుంటారని తెలిపారు సభ్యులందరూ హాజరుకావాలని కోరారు

## జగిత్యాలలో ఘోరం.. శివరాత్రి రోజే రక్తపాతం..

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

జగిత్యాల జిల్లా కేంద్రంలో మహా శివరాత్రి పర్వదినం రోజే దారుణ ఘటన చోటుచేసుకుంది. వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ నిండు ప్రాణం బలయ్యింది. పట్టపగలే నడిరోడ్డుపై ఓ వ్యక్తిని అత్యంత కిరాతకంగా కొట్టి చంపిన వైనం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన విశ్వనాథ్ అనే వ్యక్తి, అదే మండలానికి చెందిన ఓ మహిళతో గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు మహిళకు అప్పటికే వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో ఆమె కుటుంబ సభ్యులు విశ్వనాథ్ పై కక్ష పెంచుకున్నట్లు సమాచారం. మృతిని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శివాలయాల్లో మారుమోగిన శివనామ స్మరణలు

**వైభవంగా శివ కళ్యాణాలు, రుద్ర హోమాలు, రుద్రాభిషేకాలు**

మల్యాల /ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా మల్యాల మండల కేంద్రంలోని శివాలయాల్లో శివనామస్మరణతో మార్మోగాయి, శివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయాల్లో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్థానిక భక్త మార్కండేయ దేవాలయంలో ప్రత్యేకించి మహాశివరాత్రి సందర్భంగా శివ పార్వతిన కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు, ఇక్కడ శివ దీక్షా స్వీకరించిన స్వాముల ఆధ్వర్యంలో రుద్ర హోమాలు, రుద్రాభిషేకాలు, అనంతరం పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం వేద మంత్రాల తో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవాన్ని భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు, అంతేకాకుండా పురాతనమైన శివాలయంలో వేకువజాము నుండి భక్తుడు ప్రజాసంకల్పచి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు జరిపారు, పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడం తో క్యూ లైన్లు ఏర్పాటు చేశారు, అంతేకాకుండా మండలంలోని మేడమ్ పల్లి గ్రామంలో శ్రీ శ్రీ వరప్రసాద శివ నాగ దేవత ఆలయంలో శివరాత్రి సందర్భంగా నాగ దేవతకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు, భక్తులు మారేడు, బిల్వ అర్చనలు జరిపారు, ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు ఎద్దులాపురం భూపతి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు,

## జపాన్ మంచు గడ్డలో మహాశివుడు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రానికి చెందిన అట్లపెల్లి సాగర్ అనే యువకుడు జపాన్ దేశంలో ఉన్నా కూడా పరమశివుడు పై భక్తితో ఆదివారం తాను ఉండే ప్రదేశంలో నిరంతరం కురిసే మంచు గడ్డలతో శివలింగం ఆకృతిలో తయారుచేసి తన భక్తి భావాన్ని చాటుకున్నాడు, జపాన్ లో ఈ సీజన్లో ఎక్కడ చూసినా మంచు వర్షంలా కురవడం సహజంగా కాగా, ఈ మహాశివరాత్రి కి సాగర్ స్వగ్రామంలో ఉండకున్నప్పటికీ పండుగ సందర్భంగా, మంచు గడ్డతో శివలింగాన్ని తయారుచేసి అక్కడే తన మొక్కులు తీర్చుకొని శివుడు పై ఉన్న తన భక్తి భావాన్ని చాటుకోవడం విశ్లే!!

చొప్పదండి వార్త

## శివకేశవాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని అత్యంత ప్రశస్తి కలిగిన శివకేశవ ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు ఉదయం నుండి శివుని దర్శనం కోసం బారులు తీరారు ఆలయ అర్చకులు అర్చన అభిషేకాలు ప్రత్యేక పూజలను నిర్వహించి శివుడిని ప్రసన్నం చేశారు భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జనగామ రాఘవాచార్యులు జనగామ సత్యనారాయణ చార్యులు వివేకానంద యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్లబ్ సభ్యులు ప్రత్యేక చర్యలను తీసుకున్నారు

## క్షతగాత్రునికి కొత్తూరు మహేష్ ఆర్థిక చేయుత

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన గీత కార్మికుడు పోతుగంటి బుర్ర ఎల్లయ్య తాటి చెట్టు పైనుండి కిందపడి తీవ్ర గాయాలతో కరీంనగర్లోని ఆసుపత్రిలో చికిత్స పొందడంతో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు గత రెండు రోజుల క్రితం తాడిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారడంతో కింద పడిపోయాడు ఆయనకు కుడి భుజం పక్కటెముకలు విరిగిపోయాయి ఆ కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి తానున్నానని భరోసా కల్పించారు భవిష్యత్తులో కూడా సహకరిస్తానని పేర్కొన్నారు.

## విహార యాత్రలో పెద్దకుర్మపల్లి విద్యార్థులు

చొప్పదండి, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్దకుర్మపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కరీంనగర్ లోని రైల్వే స్టేషన్, ఉజ్వల పార్క్, డీర్ పార్క్, మానేరు డ్యామ్ ను సందర్శించారు. విహార యాత్రలో భాగంగా ఆయా స్థలాలు సందర్శించి మానేరు నదిలో బోటింగ్ చేశారు. ఉజ్వల పార్క్ లో ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. డీర్ పార్క్ లో వివిధ రకాల పక్షులు, జింకలను చూస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిమ్మల రేవతి,శీలం పద్మ, పాఠశాల సిబ్బంది హుస్సేన్ బీ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు.

ప్రభాతవార్త కోనరావుపేట



బంజారా సమాజానికి దారిదీపంగా నిలిచి ధర్మం, సేవ, సమానత్వం మార్గాన్ని చూపించిన మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కోనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ వంకాయల గౌతమిప్రశాంత్ . హనుమాన్ తండలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆవశ్యకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలవాలని, ఆయన చూపిన బాటలో నైతిక విలువలను పెంపొందించుకోవాలని కోరారు. సమాజంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షి ంచారు. సేవాలాల్ చూపిన అహింసా మార్గం, పర్యావరణ పరిరక్షణ, వ్యసనాలకు దూరంగా ఉండాలనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు సాంప్రదాయ వేషధారణలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో తండా పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు



వేములవాడ రూరల ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఆదివారం రోజున మహాశివరాత్రి సందర్భంగా గ్రామాల్లోని శివాలయంలో మహా లింగార్చన రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామంలో దాదాపు 50 మంది శివ భక్తులు మాల విరమణ చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు



నిర్వహించి కనుల పండుగ స్వామివారిని ఊరేగించడం జరిగింది . గ్రామంలోని మహిళలు మంగళహారతితో ఊరేగింపులో పాల్గొన్నారు గ్రామ యువకులు పెద్దలు ఈ యొక్క ఊరేగింపులో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు ప్రతి సంవత్సరం మహాశివరాత్రి రోజున ఉత్సవాలు గ్రామ దేవలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ మహాశివరాత్రి ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ దేవాలయ కమిటీ మెంబర్స్ వార్డ్ మెంబర్లు మరియు గ్రామ పాత్రికేయ మిత్రులు మహిళలు భక్తమండలి భజన కారులు తదితరులు పాల్గొన్నారు

# శంభో శివ శంకర

- జంగమయ్యకు జన జాతర
- కనుల విందుగా మహాశివరాత్రి వేడుకలు
- శివ నామస్మరణతో మార్మోగిన భీమన్న ఆలయం
- స్వామివారిని దర్శించుకున్న 2లక్షల మంది భక్తులు
- రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది

వేములవాడ, ప్రభాతవార్త:

తెలంగాణలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలోని భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటలకు ఆలయయ శుద్ధి, మంగళవాయిద్యాల తర్వాత సుప్రభాత సేవ నిర్వహించారు. ప్రాతఃకాల పూజ అనంతరం అనువంశిక అర్చకులకు దర్శనాలకు అనుమతించారు. ఉదయం 7గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలు సమర్పించారు. వేకువజాము నుంచే భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి ఒక రోజు ముందే చేరుకున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో అర్జిత సేవలను రద్దు చేసి నిరంతర దర్శనాలను కల్పించారు. క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. దర్శనానికి 4గంటల సమయం పట్టింది. దాదాపు 2లక్షల పైచిలుకు భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి శివ స్వాములకు దర్శనానికి ప్రవేశం కల్పించారు. మాల ధారణ వేసుకున్న శివ భక్తులు స్వామివారరి పాటల పాడుకుంటూ ఆట పాటలతో ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. శివనామస్మరణతో రాజన్న ఆలయయం మార్మోగింది. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. గుడి చెరువులో వాహనాల పార్కింగ్ స్థలం వాహనాలతో నిండిపోయింది. సాయంత్రం 6గంటలకు ఇన్‌ఛార్జి స్థానాచార్యులు ఆధ్వర్యంలో 365 మట్టి ప్రమిదలతో 11 మంది అర్చకులచే వైభవంగా మహాలింగార్చన గావించారు.



రాత్రి 11:30కు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత వ్ం కోటి 96లక్షలతో అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాజరాజేశ్వర స్వామి భీమేశ్వర స్వామి వారి దీవెనలతో ప్రజలంతా సుబిక్షంగా ఉండాలని దేవున్ని కోరినట్లు తెలిపారు.

### ప్రత్యేక ఆకర్షణగా శివర్చాన కార్యక్రమం...

ఆలయ గుడి చెరువులో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శివార్చన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ కళాకారులు శివార్చన కార్యక్రమంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి, భక్తులను మంత్రముగ్దులను చేశారు.

### జాతరకు భారీ పోలీసు బందోబస్తు...

మహాశివరాత్రి జాతరలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెండు వేల మంది పోలీసులతో భారీ భద్రత చేపట్టారు. జిల్లా ఎస్పీ మహేష్ బిగితే కాలినడకన ఆలయ పరిసరాల్లో కలియ తిరుగుతూ జాతర జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పరిశీలించారు. బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ, పట్టణ ప్రముఖులు, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.



# వేములవాడ వార్త

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

ప్రభాతవార్త కోనరావుపేట



మహాశివరాత్రి సందర్భంగా శ్రీ శివ పార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. కోనరావుపేట మండల కేంద్రంలోని మహదేవ హనుమాన్ ఆలయంలో శివ పార్వతుల కళ్యాణం అర్చకులు అత్యంత వైభవంగా నివసించారు. స్వామివారి కల్యాణాన్ని భక్తులు అధిక సంఖ్యలో తిలకించారు. మహాశివరాత్రి సందర్భంగా మామిడిపల్లి శ్రీ సీతారాముల ఆలయం, నాగారం కోదండ రామస్వామి ఆలయం, నిజామాబాద్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా వేలాదిమంది భక్తులు పాల్గొనిదర్శించుకున్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఇన్‌ఛార్జి కలెక్టర్

- వైద్య శిబిరం, మే ఐ హెల్ప్ యూ డెస్క్‌ల పరిశీలన



వేములవాడ, ప్రభాతవార్త:

మహాశివరాత్రి జాతర సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామివారిని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు చేశారు. ఆలయం ఆవరణ వద్ద వైద్య శిబిరం, మే ఐ హెల్ప్ యూ డెస్క్‌లను పరిశీలించారు. వైద్య శిబిరంలో ఏఏ మందులు అందుబాటులో ఉన్నాయో పరిశీలించారు. హెల్ప్ డెస్క్‌లో సిబ్బందితో మాట్లాడారు. అనంతరం క్యూలైన్ల వద్ద భక్తులతో మాట్లాడి.. ఇక్కడ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. వాలంటీర్లు నీటిని పంపిణీ చేస్తుండగా, పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది, హెల్ప్ డెస్క్ బాధ్యులకు పలు సూచనలు చేశారు.

### కమాండ్ కంట్రోల్ రూం పరిశీలన...

భీమేశ్వర సదన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంను ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బిగితే కలిసి పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇక్కడ ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, తహశీల్దార్ జయంత్ కుమార్ తదితరులున్నారు.

## శివాభిషేకంలో మాజీ సర్పంచ్ ఎండి మంజూరు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఎనిమిది వందల సంవత్సరాల క్రితం ఏర్పడ్డ శ్రీ ఉమామహేశ్వర మందిరంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవాలలో ఆదివారం లొంక కేసారం మాజీ సర్పంచ్ ఎండి మంజూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో శివాభిషేకం నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషంతో వర్ధిల్లాలని ఆయన కోరారు. కుల మతాలకతీతంగా మాజీ సర్పంచ్ ఎండి మంజూరు రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట లొంక కేసారం వార్డు సభ్యులు ఉగ్గే మల్లీశ్వరి సది, రామ్మూర్తి, నామని శ్రీకాంత్ తదితరులున్నారు.

## వైభవంగా శివయ్య శోభయా త్ర

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివనామ స్మరణతో శివాలయం మారుమ్రోగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కంకణాల జ్యోతిబస్ ముఖ్య అతిథులుగా హాజరై, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రజా ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామ పురవీధుల గుండా శివుని శోభయాత్ర అంగరంగ వైభవంగా సాగింది.పల్లకిలో ఊరేగుతున్న స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.యాత్ర పొడుగునా భక్తులు చేసిన ఓం నమః శివాయ అనే శివనామ స్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడింది.ఈ కార్యక్రమంలో ఉయ్యాల వెంకటేష్,బొజ్జ శ్రీనివాస్,కొండపల్లి కృష్ణమూర్తిలతో పాటు గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేయడంతో వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## ఓదెల మల్లన్నను దర్శించుకున్న డిసిపి రామ్ రెడ్డి.

ఓదెల ప్రభాతవార్త.



. . పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామివారి ని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా స్వామివారి దర్శనానికి తన కుటుంబంతో వచ్చిన పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డికి ఆలయ లాంచనాలతో అధికారులు చైర్మన్ చీకట్ల మొండయ్య అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం డిసిపి కుటుంబ సభ్యులకు కలిసి స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అలాగే ఆలయ చైర్మన్ మొండయ్య ఈవో బి సదయ్య లు డిసిపికి శాలువాలతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు ఈ సందర్భంగా డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఓదెల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో పూర్తిస్థాయి ఏర్పాట్లు శేషమని తెలిపారు అలాగే పోత్కపల్లి గ్రామంలోని శ్రీ భవాని సమేత మహా లింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు డిసిపి వెంట సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి , పోత్కపల్లి ఎస్ఐ రమేష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఉపసర్పంచ్ రజినీకాంత్ ఆలయ డైరెక్టర్లు శ్రీనివాస్ గౌడ్ శ్రవణ్ కుమార్ జంగా కొమురయ్య గంట రమేష్ తో పాటు ఇతర డైరెక్టర్లు ఉన్నారు

## శ్రీ మల్లికార్జున స్వామి కి ఎస్ఐ దంపతుల అభిషేకం

ఓదెల, ప్రభాతవార్త:



రాష్ట్రంలోనే అతిపెద్ద దేవాలయాల్లో ఒకటైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ దంపతులు స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం వారిని ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేసినారు

## భక్తులకు అల్పాహార పంపిణీ



మంథని ప్రభాతవార్త ;

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గోదావరి నది పవిత్ర స్థానాలను చేసి వచ్చే భక్తులకు మంథని బస్ డిపో సమీపంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు 10వ వార్డు కౌన్సిలర్ పెంటరి రాజు, పెరుగు తేజ,మారుతి గౌడ్ బృందం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, 11వ వార్డు కౌన్సిలర్ ఒడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న. జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, జిల్లా మీడియా ఇంచార్జీ అరెల్లి కిరణ్ మాట్లాడుతూ యూత్ అధ్యక్షులు పెంటరి రాజు బృందం గత మూడు సంవత్సరాల నుండి శివరాత్రి భక్తులకు అల్పాహార వితరణ చేయడం జరుగుతుందని వారిని అభినందించారు.ఆ పరమశివుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అందరు సుఖసంతోషాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని ప్రాంతాన్ని అభివృద్ధి తీసుకురావడానికి వారు ఎంతో కృషి చేస్తున్నారని వారికి ఆ పరమశివుని ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో 13 సీట్లగాను 11 మంది సభ్యులను గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాతకు బహుమతి ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా ప్రజలు వారందరి నా ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముస్కుల సహేందర్ రెడ్డి, ఎల్లంకి వంశీ, పట్టణ యూత్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అరెల్లి కిరణ్

మంథని ప్రభాతవార్త ;



రోడ్డు ప్రమాదంలో గాయపడి పడి పోయిన వ్యక్తి నీ సకాలంలో ఆసుపత్రి కి తరలించి ప్రాణాలు కాపాడిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ అరెలి కిరణ్ గౌడ్ ను పలువురు అభినందించారు. ఆదివారం మండలంలోని వెంకటాపూర్ క్రాసింగ్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు డివైడర్ ను ఢీకొని గాయాలతో పడిపోయి ఉండగా అటుగా వస్తున్న కిరణ్ గౌడ్ వెంటనే స్పందించి అంబులెన్స్ లో మంథని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందేలా చూసాడు. తర్వాత మెరుగైన వైద్యం కోసం పోలీస్ వారి సహకారంతో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శివరాత్రి ఉత్సవాలలో కల్వచర్ల శ్రీ సత్య సాయి భజన మండలి సేవలు

రామగిరి ప్రభాతవా ర్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని పురాతన శ్రీ ఉమామహేశ్వర స్వామి శివాలయంలో ఆదివారం వైభవంగా జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి విచ్చేసిన భక్తజనులకు కల్వచర్ల శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఉచిత పాదరక్షల శిబిరం నిర్వహించి భద్రత సేవ మరియు క్యూలైన్లలో ఉన్న భక్తులకు గ్లాసుల ద్వారా నీటి పంపిణీ చేశారు. మొదట గ్రామ సర్పంచి రేండ్ల శారద కుమారస్వామి శ్రీ సత్య సాయి ఫోటోకు పూలమాలతో ప్రార్థన చేసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. శ్రీ సత్య సాయి భజన మండలి ఆలయం వద్ద చేసిన సేవలను గుర్తించి ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి సర్పంచ్ రేండ్ల శారద, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్వచర్ల శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 8ఇంక్లైన్ కాలనీసమితి కన్వీనర్ కే.శ్రీనివాస్, సభ్యులు పీ.మల్లయ్య, కే.కిష్టయ్య, లక్ష్మీనారాయణ, రాజయ్య, బూర్ల ఎల్లయ్య, కొండ సమ్మయ్య, భాస్కర్, తాటిపాముల శ్రీనివాస్, టీ.రాజ్యలక్ష్మి, పుష్పలత పాల్గొన్నారు.

## మంథని వార్త



## భక్తులతో కిటకిటలాడిన గోదావరి తీరం



మంథని ప్రభాతవార్త:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని పట్టణ శివారులో ఉన్న గోదావరి నదిలో ఆదివారం తెల్లవారుజాము నుండి భక్తులు పవిత్ర పుణ్య స్నానాలను ఆచరించారు. మంథని పట్టణం నుండే కాకుండా చుట్టుపక్కల మండలాల నుండి వేలాది మంది భక్తులు గోదావరి నదికి చేరుకొని పవిత్ర స్నానాలు ఆచరించారు. తీరంలోని శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి తీరంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మున్సిపల్ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని తట్టుకునే విధంగా పోలీసులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకున్నారు. సాయంత్రం పట్టణంలోని శ్రీ సీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో, ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో శివ కళ్యాణాలను వైభవం నిర్వహించారు.

## ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



వకీల్‌పల్లి ప్లాట్స్ వద్ద కొత్తగా నిర్మితమవుతున్న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, అలాగే భవాని మాత ఆలయ ప్రాంగణం లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తిశ్రద్ధలతో పూజలు భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి, అన్నప్రసాదం వితరణ చేశారు. పిల్లలు పెద్దలు అందరూ సాంప్రదాయ దుస్తులతో, పాల్గొని భక్తి శ్రద్ధలతో, ఉత్సాహభరిత, పండుగ వాతావరణం గా సాగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు మాట్లాడుతూ, మహా గురు బోధించిన సత్యం, ధర్మం ఐక్యత మార్గంలో నడవాలని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ జరిగిన కార్యక్రమంలో పన్నూరు సర్పంచ్ చిందం మహేష్,లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావు ,రాజాపూర్ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య ,మాజీ జెడ్పీటీసి మైదం భారతి వరప్రసాద్ , మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ సిద్ధం మురళీకృష్ణ , ఎన్ఎస్‌యూఐ నాయకులు మోత్కూరి నవీన్, అజయ్, సిద్ధం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

రామగిరి ప్రభాతవార్త



మహాశివరాత్రి పుర స్కరించుకొని ఆదివారం రామగిరి మండలంలోని శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. కల్వచర్లలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి, లద్నాపూర్ లోని శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయం, సుందిళ్లలోని మల్లికార్జున స్వామి ఆలయం, బేగంపేటలోని శ్రీ రామలింగేశ్వర స్వామి, భక్త మార్కండేయ ఆలయం, సెంటినరీ కాలనీలోని కన్యకా పరమేశ్వరి-త్రయంబకేశ్వర ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు ఆలయాల వద్ద త్రాగునీరు, దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేయగా, ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. మండల కేంద్రం తో పాటు రాపల్లి, లోతునూరు శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం, చిలువాకోడుర్ శ్రీ రామ లింగేశ్వరస్వామి ఆలయం, లక్ష్మీపూర్ శ్రీ ముక్తేశ్వర స్వామి దేవస్థానం, అలాగే వివిధ గ్రామాల లో ఆలయాలతో పాటు శివాలయాల్లో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. శ్రీరాములపల్లి, వెనుగుమట్ల,రంగదామునిపల్లి మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో క్యూ లైన్లలో నిలబడి స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తిశ్రద్ధలతో టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ఆదివారం రాత్రి శివపార్వతుల కళ్యాణ నిర్వహించారు.మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, దర్శనానికి ప్రత్యేక క్యూలైన్‌లు



ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పరిసరాలు భక్తి భావంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమాలలో వేదపండితులు అన్యారంబట్ల హిమాకర్,బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్య చారి,ఎదులాపురం భాస్కరా చారి,రెవెల్ల తిరుపతా చార్యులు,కొత్తపల్లి తిరుపతాచార్యులు,గణేష్ శర్మ,ఆలయ కమిటీల నిర్వాహకులు , భక్తులు

## వైభవంగా శివరాత్రి వేడుకలు

శివాలయాల్లో భక్తుల సందడి.



**ధర్మపురి,ప్రభాతవార్త.**

ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శివరాత్రి వేడుకల్ని ఆదివారం వైభవంగా నిర్వహించుకున్నారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు క్షేత్రానికి తరలివచ్చారు. ఉదయం వేళలో పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం తో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అలాగే ధర్మపురి



శివారులో గల శ్రీ అక్క పెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయంతోపాటు నేరెళ్ల గ్రామంలోని సాంబశివుడి దేవాలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. వేలాదిమంది భక్తులు క్షేత్రానికి రావడంతో క్షేత్రంతోపాటు శివాలయాలు భక్తులతో నిండిపోయింది. అర్చకులు, వేద పండితులు శివుడికి అభిషేకం, హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ధర్మపురి నుండి అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లడానికి స్థానిక వైశ్య,వర్తక సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయగా, నూతనంగా ఎన్నికైన 11 వ వార్డ్ కౌన్సిలర్ జక్కు పద్మ తన భర్త జక్కు రవీందర్ సహకారంతో ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం రాత్రి వరకు దేవాలయాల్లో భక్తుల సందడి కనిపించింది. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో రాత్రి వేళలో శివ కళ్యాణం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హోరాహోరీగా ఎడ్లబండ్ల పోటీలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని రాపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించగా పోటీలు హోరాహోరీగా సాగాయి.రాపల్లిలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలలో రెండు బండ్లు ఒకే సమయంలో గమ్యాన్ని చేరుకోవడంతో నేరెళ్ల నరేష్ గౌడ్ (వేణుగుమట్ల) మరియు ఓడ్నాల మారుతి (చిర్రకుంట)లకు మొదటి, రెండో పావు తులం బంగారం,పది తులాల వెండి,బహుమతులను సంయుక్తంగా అందజేశారు. మూడవ బహుమతిని మల్లన్న స్వామి (తిరుమలాపూర్) ఐదు తులాల వేడి గెలుచుకున్నారు.దాతలు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మొదటి బహుమతి, ఎక్కల దేవి మల్లయ్య యాదవ్ రెండో బహుమతి, బాలాజీ టెక్స్టైల్స్ మూడో బహుమతి అందజేశారు.అలాగేలక్ష్మీపూర్‌లో నిర్వహించిన పోటీలలో మొదటి బహుమతి రూ.21 వేలను ఓడ్నాల మారుతి (చిర్రకుంట), రెండవ బహుమతి రూ.11వేలను అగ్గి మల్లన్న స్వామి (అగ్గిమల్ల), మూడవ బహుమతి రూ.5వేలను షేక్ అయాన్ (తీర్మలాపూర్) గెలుచుకున్నారు.బహుమతులు అందజేసిన దాతలు మొదటి బహుమతిని



ఆలయ కమిటీ అందజేయగా, రెండవ బహుమతిని రెవెల్ల అల్లుడు రాజయ్య (బీర్మాజ్‌పల్లె), మూడవ బహుమతిని దావూ జలపతి అందజేశారు. విజేతలకు నిర్వహకులు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాపల్లి సర్పంచ్ బుర్ర సంధ్యారాణి, ఉపసర్పంచ్ నల్ల పృథ్వీరాజ్,ఆలయ చైర్మన్ గంద్ర రామారావు, లక్ష్మీపూర్ సర్పంచ్ కాసం రాజశేఖర్, ఉపసర్పంచ్ సంగెం రజిత తిరుపతి, ఆలయ కమిటీ అధ్యక్షులు దావూ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణముతో మారుమోగిన శివాలయాలు

**వలిగొండ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తుల శివనామస్మరణంతో మార్మోగాయి. మండలంలోని సంఘం గ్రామంలో గల భీమలింగేశ్వర స్వామి వద్ద భక్తుల తాకిడి అధికంగా ఉంది. శివ పార్వతి విగ్రహాలను స్థానిక సర్పంచ్ లలిత లింగస్వామిలు ఆలయం వద్దకు తీసుకువచ్చారు.స్వామివారి కల్యాణానికి పరిసర ప్రాంత ప్రజలు శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణి అన్ని తిలకించారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ భీమలింగం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.వలిగొండ పట్టణ కేంద్రంలోని కొండపై గల శిఖర లింగ స్వామికి ఉదయం నుండి భక్తులు కొండపైకి బారులు తీరి స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు అర్చనలు చేశారు. మండలంలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో గల పంచముఖ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా స్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని రెగ్యులర్ ఏపాక గ్రామంలో భవాని శంకర్ స్వామి దేవాలయంలో ప్రతి ఏటా నిర్వహించే విధంగానే స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.



ధర్మపురి వార్త

## శివనామ స్మరణలతో మార్మోగిన కోటిలింగాల పోటెత్తిన భక్తులు

వెల్గటూర్ ప్రభాతవార్త



వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల గ్రామంలోని కోటేశ్వర స్వామిని మహాశివరాత్రి సందర్భంగా దర్శించుకునేందుకు ఆదివారం ఉదయం నుండే భక్తులు పోటెత్తారు , గోదావరి పుష్కర ఘాట్లు ద్వారా భక్తులు నదీ స్నానం ఆచరించి స్వామివార్లను దర్శించుకున్నారు వచ్చిన భక్తులకు త్రాగునీరు పార్కింగ్ సౌకర్యం ఆలయ కమిటీ పోలీస్ సిబ్బంది స్థానిక సర్పంచ్ పరసకోటయ్య ఆధ్వర్యంలో పర్యవేక్షించారు మండలంలోని జగదేవ్పేట రాజక్క పల్లి కప్పరావుపేట ముత్తునూర్ కిషన్రావుపేట్ వెంకట్రావుపేట్ స్తంభంపల్లి గ్రామాలలో ని శివాలయాల్లో భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు

## క్రీడాభిమానం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు మేరుగు నరేష్

**వెల్గటూర్,ఫిబ్రవరి15(ప్రభాత వార్త):**



సగటు భారత క్రికెట్ అభిమాని కోరుకునే అత్యంత ఉద్వేగభరిత,ఉత్సాహభరిత,నరాలు తెగే మజాను అందించే క్రికెట్ మ్యాచ్ ఏదైనా ఉందీ అంటే అది ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ అనడంలో అతిశయోక్తి లేదు.చిరకాల ప్రత్యర్థితో క్రికెట్ మ్యాచ్.. అందులోని ప్రపంచ కప్ లో తలపడుతున్నాయి అంటే ప్రతీ భారత క్రికెట్ అభిమాని రోమాలు నిక్కపొడిచి భారత్ విజయం కోసం ఆకాంక్షిస్తూ మనసు ఉప్పొంగుతుంది.మహా శివరాత్రి రోజున అందులోనూ సాయంకాలం ఏడు గంటలకు మ్యాచ్ ఉండడంతో.. శివరాత్రి జాగారం ఉండే భక్తులు,క్రీడాభిమానులు,యువత కోసం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరుగు నరేష్ గౌడ్ వినూత్న ఆలోచన చేశాడు.స్థానిక వెల్గటూర్ మండల కేంద్రంలోని క్రికెట్ గ్రౌండ్(వడ్ల సెంటర్)లో తన స్వంత ఖర్చులతో పెద్ద ఎల్ఈడీ తెర ఏర్పాటు చేసి జాగారం ఉండే భక్తులు,యువత, క్రీడాభిమానులు ఇండియా పాకిస్తాన్ ట్వంటీ ట్వంటీ క్రికెట్ ఆస్వాదించేలా ఎల్ఈడీ తెర,సౌండ్ సిస్టమ్,చైర్ లు ఏర్పాటు చేసి తన క్రీడాభిమానాన్ని చాటుకున్నారు.క్రికెట్ అభిమానుల కోసం శివరాత్రి రోజున మెరుగు నరేష్ ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# దేవభూమిలో.. ఊరురా.. అంత శివోహం.. శివోహం..

## శివనామస్మరణతో.. మారుమ్రోగుతున్న శివాలయాలు... పోటెత్తిన భక్తజనం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాలను దేవభూమిగా కొలుస్తారు. ఈ పట్టణాలు ముక్కోటి దేవతల ఆలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్నాయి. ఈ పట్టణాల పరిధిలో ఎక్కడ చూసిన సంవత్సరం పొడవున ఎదో ఒక దేవాలయంలో ఉత్సవాలు జరుగుతూనే ఉంటాయి. అలాంటిది హుజురాబాద్ సబ్ డివిజన్ పరిదిలోని గ్రామాలలో ఆంజనేయస్వామి ఆలయాలు, శివాలయాలు, లేని గ్రామాలు చాలా అరుదు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినం కావడంతో జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలతో పాటు రెండు మండలాల పరిధిలోని గ్రామాలలోని శివాలయాలలో అర్ధరాత్రి నుండే శివభక్తులు పంచామృతాలతో ఆ మహాదేవునికి.. హారహార.. మహాదేవ.. శంభోశంకర.. అంటూ మద్యాహ్నం వరకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు శివాలయాలలో వేలాది సంఖ్యలో భక్తులు ఘనంగా నిర్వహించారు. ఎక్కడ చూసిన స్త్రీలు, పురుషుల, పిల్లలు, వృద్దుల నుదుట బస్మముతో తిలకం దిద్దారు. మహాశివరాత్రి సందర్బంగా హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలతో పాటు గ్రామాలలో శివాలయాలను సప్తవర్ణాల పుష్పాలతో, విద్యుత్ దీపాలంకరణలతో మహోన్నతంగా తీర్చిదిద్దారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ అన్నపూర్ణవిశాలక్షి సమేత శ్రీ విశ్వేశ్వర దేవాలయం (బొమ్మలగుడి), ఆబాది జమ్మికుంటలోని మహాదేవుని ఆలయం, కోరపల్లి, సిరిసేడు, వావిలాల, ధర్మారం, ఇల్లందకుంట, తనుగుల, బూజునూర్, గ్రామాలతో పాటు హుజురాబాద్ పట్టణంలోని శివాలయం, చెల్పూర్ గ్రామంలోని మహాదేవుని ఆలయం, కందుగుల, పోతిరెడ్డిపేట, సిర్సపల్లి, సింగాపూర్, పెద్దపాపయ్యపల్లి, భోర్నపల్లి గ్రామాలతో పాటు అనేక గ్రామాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలోని శివాలయాలలో అశేశంగా తరలివచ్చిన భక్తుల కోసం ఆలయాల నిర్వాహకులు క్వింటాళ్ల కొద్ది కందగడ్డ, ఉప్మా, పులిహోర లాంటి ఆహార పదార్థాలను తయారు చేసి భక్తులకు అందజేసారు. మహాదేవునికి శివాలయాలలో అభిషేకాలు నిర్వహించడానికి భక్తులు పంచామృతాలు శుద్దమైన నీరుతో గంటల తరబడి క్యూలైన్‌లో నిలిచిఉన్నారు. ఆలయాలలో వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు ఆలయాలలో మారుమ్రోగిపోయాయి.

ఎక్కడ చూసిన ఊరురా భక్తులు శివోహం.. శివోహం.. ఓం నమ:శివాయా.. మహిళలు శివాయ గురువేనమ: అంటూ శివనాస్మరణతో ఆలయాలు మారుమ్రోగిపోయాయి. చెల్పూర్ శివాలయంతో పాటు పలు గ్రామాలలోని ఆలయాలలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాయంత్రం ఎక్కడ చూసిన భక్తులు మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా.. జాగారం.. చేయడానికి సాయంత్రం 7గంటల నుండి అర్ధరాత్రి వరకు శివాలయాల ప్రాంగణాలలో భగవంతుని దర్శనం చేసుకుని శివనామస్మరణతో సమయాన్ని గడిపారు. ఆలయాల పాలకవర్గాలు భక్తుల కోసం సకాల విదాలైన ఏర్పాట్లు నిర్వహించారు. పలు ఆలయాలలో దైవికమైన కార్యక్రమాలు నిర్వహించారు. హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలతో







పాటు సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి, సిఐలు రామకృష్ణగౌడ్, లక్ష్మినారయణ, కర్ణాకర్, వెంకట్‌ల ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు.

## ముస్సిపాలిటీ ఎన్నికలు ఉన్న చోట్ల.. నేడు 144 సెక్షన్ అమలు..

### సిపి గౌస్ అలం. ఉత్తర్వులు జారీ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11న జరిగిన కార్పోరేషన్, మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు ఈ రోజు 16సోమవారం మున్సిపల్ పరోక్ష ఎన్నికల దృష్ట్యా ముందస్తు భద్రత ఏర్పాట్లలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో జరుగనున్న చైర్మన్ అభ్యర్థుల ఎన్నిక దృష్ట్యా రెండు పట్టణాల పరిధిలో ఇద్దరు లేదా ముగ్గురు కంటే ఎక్కువ మంది గుమికూడడంపై, తిరగడంపై నిషేదం సెక్షన్ 163బిఎన్ఎస్ఎస్ (గతంలోని 144సెక్షన్) అమలు చేస్తున్నట్లు జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలం ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధేశాల మేరకు సోమవారం జరుగనున్న మున్సిపల్ చైర్మన్, వైస్



చైర్మన్‌ల పరోక్ష ఎన్నికల సందర్బంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా 144 సెక్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సిపి గౌస్ అలం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 6గంటల నుండి 17వ తేది మంగళవారం ఉదయం 6గంటల వరకు ఈ నిషేదం అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎవరైన ఎదైన చట్టబద్దమైన సమావేశం నిర్వహించాలన్న సంబందిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నిబంధనలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## రాజన్నకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలోకి చేరుకున్న మంత్రికి, స్థానిక ఎమ్మెలే ్యకు కాంగ్రెస్ నాయకులు, ఆలయ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో మంత్రి, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజరాజేశ్వర స్వామి ఎంతో మహిమగల దేవుడని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న మా ఇంటి ఇలవేల్పు అని కొనియాడారు. వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం పోరాటం చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్ మంత్రులు, శాసన సభ్యుడు చొరవతో వేములవాడ ఆలయం అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో రాష్ట్రమంతా మంచి వర్షాలతో, పాడి పంటలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయం, సమ్మక్క సారలమ్మ ఆలయం పేదల దేవుడు అని ప్రజల విశ్వాసంతో ప్రభుత్వం ఈ ఆలయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ పరమ శివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నా అన్నారు. వేములవాడలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, వేములవాడ రాజన్న ఆలయం దక్షిణ కాశిగా పేరుగాంచిందని, లక్షలాది మంది భక్తుల విశ్వాసం ఉండేలా 150 కోట్ల రూపాయలతో 4 ఎకరాల్లో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి, మంత్రులు, ఆలయ అభివృద్ధిపై పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మహాశివరాత్రి సందర్బంగా భక్తులకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## భక్తులతో కిటికీటలాడిన రామంచ శివాలయం

### చిగురుమామిడి లో మంత్రి పూజలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామలో గుట్ట పైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం రోజున భక్తులతో కిటికీటలాడి శివ నామ స్మరణతో రామంచ గుట్ట మార్మోగింది. అతి పురాతన కాల ఆలయం అయిన ఇక్కడ దాదాపు 700 ఏళ్ల కాలం నాటి ఈ ఆలయంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇక్కడికి చుట్టుపక్కల గ్రామాల నుండి తండోప తండాలుగా తరలి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎండ నుంచి భక్తులు ఇబ్బంది పడకుండా ఉండే విధంగా సీలింగ్ టెంట్లు కూడా వేయించారు. ఇతర వసతులు కూడా కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే శివ పార్వతి ల కళ్యాణంఅనంతరం పల్లకిలో స్వామి వారిని ఊరేగింపు జరిపించినారు. సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి ఆలయ కమిటి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు. ఆలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సిరా, లడ్డూ, నైవేద్య ప్రసాదం భక్తులకు అందజేశారు. గుట్టపై తిను బండారాలు, చిన్న పిల్లల ఆట వస్తువుల దుకాణాలు ఏర్పాటు చేశారు. గుట్టపై పండగ వాతావరణం నెలకొన్నది. చిగురుమామిడి మండల కేంద్రంలో మంత్రి పూజలు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండల కేంద్రం లోని శ్రీ పార్వతీ చంద్రశేఖర స్వామి వారి దేవాలయం లో రుద్రాభిషేక పూజలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## జయ జయ మహదేవ శంబో శంకర

### శివ శివ శంకర

### భక్తవ శంకసుమారు లక్ష పైగా రాజన్న ను దర్శించుకున్న భక్తులు

సారంగాపూర్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్లకోనాపూర్ గ్రామం దుబ్బరాజన్న క్షేత్రంలో పంచాక్షరి ప్రణవ నాథం మారుమోగుతుండగా దుబ్బరాజన్న ఆలయం చుట్టుభక్తులు జయ జయ మహదేవ శివ శివ భక్తవ శంకర ఓం నమశ్శివాయ నినాదాలతో దుబ్బ రాజన్న ఆలయం పరవశించి పోయింది దుబ్బ రాజన్న పుణ్య క్షేత్రంలో మహశివరాత్రి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాల తో ముక్కంటేశ్వరుడు మురిసి పోయాడు శివ దినాన్ని పురస్కరించుకోని ఆదివారం పెంబట్ల కోనాపూర్ దుబ్బరాజన్న ఆలయంలో స్వామి నామ స్మరణ మారు మ్రోగాయి. ఆలయ వేదపండితులు అభిషేకం బిల్వార్చన క్షరాభిషేకము పంచామృతాభిషేకం కలష స్థాపన తదితర పూజలు నిర్వహించారు. .. మహ శివరాత్రి సందర్భంగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి తదితరులు దర్శించుకోని పత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక దర్మకర్త పోరండ్ల శంకరయ్య,ఆలయ ఈవో అనూష, ఆలయ రినోవేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# కనుల పండుగగా శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి కళ్యాణం

**శివ నామ స్మరణతో మార్మోగిన ఆలయాలు**

**భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు**

చింతలపాలెం (ప్రభాత వార్త ) ఫిబ్రవరి 15:





మండలంలోని చింత్రియాల గ్రామంలో శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు ఆదివారం కనుల పండుగగా జరిగాయి. ఉదయం శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి వారికి

పుణ్యాహం, సుప్రభాత సేవ, విశ్వక్షేణ పూజ, రక్షాబంధనం, అఖండ దీపారాధన, అభిషేకములు నిర్వహించారు. సాయంకాలమున శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి వారికి భక్తుల నడుమ అర్చకులు కొడవటి గంటి లింగేశ్వరరావు, పురోహితులు, యాగ్నికులు ఇనుపకుతికెలా ఆంజనేయ శాస్త్రి, ఆంజనేయ శర్మ చేతుల మీదగా కళ్యాణ మహోత్సవం నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఈ వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణ వేడుకల్లో ఆలయ చైర్మన్ కొంకాయల సందీప్ రెడ్డి దంపతులు, మూలగొండ శివారెడ్డి దంపతులు, మూలగుండ్ల గోపిరెడ్డి దంపతులు, మూలగుండ్ల బస్విరెడ్డి దంపతులు, పలువురు దంపతులు పీటలపై

కూర్చొని భక్తి శ్రద్ధలతో స్వామి వారి ఆశీస్సులకు పాత్రులయ్యారు. రెండవ రోజు జరిగిన ఈ వేడుకల్లో గ్రామం అంతా పండుగా శోభ సంతరించుకుంది. ప్రత్యేకంగా శివరాత్రి కావడంతో భక్తులు పలికిన శివ నామస్మరణతో ఆలయాలు మారు మ్రోగాయి. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. సాయంకాల సమయంలో ఆలయ ప్రాంగణంలో మహిళలకు మ్యూజికల్ తో కూడిన కుర్చీ ఆటను నిర్వహించారు. ఆసక్తితో మహిళలు పాల్గొని ఆడారు. ఈ ఆటను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు ప్రారంభించారు. నేటి నుండి ఎద్దులు బండలాగుడు ప్రదర్శనలు, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు భక్తులు తెల్లవారుజామునే తల స్నానాలు చేసి, ఆలయాలకు వెళ్లి శివ నామస్మరణతో, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. శివరాత్రి రోజున గ్రామాలన్నీ పండగ శోభ సంతరించుకున్నాయి.

# కల్లు గీత కార్మికుల ధర్నా విజయవంతం చేయాలి

చండూరు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:





ఈ నెల17న ఇందిరాపార్క్ వద్ద జరిగేగీత కార్మికుల నిరాహార దీక్షకు వేలాదిగా తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం చండూరు అధ్యక్షులు తాంధారి యాదయ్యగౌడ్, కార్యదర్శి మొగుదాల వెంకటేష్ పిలుపునిచ్చారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి 5000కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిరాహారదీక్ష చేస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది గీత కార్మికులు తరలి రావాలని అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారని, అవి విడుదల చేయలేదని, కేవలం 17కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారన్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా నిధులు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని, పెన్షన్ 4 వేలకు పెంచుతామని, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పి. పెంచకపోగా ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు కూడా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ విషయమై స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అనేకసార్లు అధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకుపోయామని తెలిపారు. గతంలో అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు బాధితులతో నిరాహార దీక్షలు, వేలాదిమంది గీత కార్మికులతో సూర్యాపేటలో గీతన్నల రణభేరి నిర్వహించామని, అయినా ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించడంలేదని అన్నారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి హక్కులు సాధించేందుకు రాష్ట్ర కార్యవర్గం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షకు పూనుకుందని ఈ కార్యక్రమంలో గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**ప్రత్యేక పూజలు చేసిన.**

**అదనపు కలెక్టర్ వేణు**

ఓదెల, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పురాతన శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో అలాగే మండలంలోని వివిధ గ్రామాల దేవాలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం నుండే ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు శ్రీ మల్లికార్జున స్వామి ని దర్శించుకోవడానికి ఆలయానికి ఉదయం నుండే అధిక సంఖ్యలో వచ్చిన అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు ఆలయానికి వచ్చిన అదనపు కలెక్టర్ వేణు, ఇతర విఐపి లకు ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ఆలయ ఈవో బి సదయ్య, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ప్రధాన అర్చక బృందం ఆధ్వర్యంలో విఐపి లు స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు , అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు వారికి తీర్థప్రసాదాలు అందించారు ఆలయ చైర్మన్ మొండయ్య, ఈవో బి సదయ్య ఆలయానికి వచ్చిన విఐపి లను శాలువాళ్ళతో సన్మానించి స్వామివారి చిత్రపటాలను అందజేసినారు అలాగే దంపతులుగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేశ్వర్లు స్వామివారికి అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు అదేవిధంగా వివిధ పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు మండలంలోని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంతో పాటు ఓదెల, పోత్కపల్లి, గుంపుల వివిధ గ్రామాలలో ఆలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు

## బంగారిగడ్డ ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



చండూరురూరల్, ఫిబ్రవరి, ప్రభాతవార్త:

బంగారిగడ్డ ప్రీమియర్ లీగ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈనెల21నుండి ఈ క్రికెట్ పోటీలు ప్రారంభమవుతున్నాయి. కాగా గత4 సంవత్సరంలుగా ఈ టోర్నమెంట్‌ని దిగ్విజయంగా నిర్వహిస్తూ ఉండగా, 5వ సీజన్‌లో కూడా గ్రామాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి, యువతలో నైపుణ్యాలను గుర్తించడానికి ఈ టౌర్నమెంట్ ఎంతో ఉపయోగపడుతుందని క్రీడలకు, క్రీడాకారులుకు ఎప్పుడు ప్రోత్సాహం ఇస్తానని ఎమ్మెల్యే అన్నారని ఆర్గనైజింగ్ మెంబెర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం మాజి సర్పంచ్ సాపిడి రాములు, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ మాదగోని అరుణ్ గౌడ్, సుంకరి వెంకన్న, దీపు, పల్లె రాజు, రవి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గేదెలను తరలిస్తున్న డీసీఎంపై కేసు



కొండమల్లేపల్లి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం సంత కావడంతో అంగడి నుండి పరిమితికి మించి 20గేదెలను ఒకదానిపై ఒకటి వేసి తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక ఎస్ఐఅజ్మీర రమేష్ అట్టి డిసిఎంను పట్టుకొని డ్రైవర్‌తోపాటు పశువుల యజమాని ఎస్.కె శంషుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు



కొండమల్లేపల్లి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర అయ్యప్పస్వామి దేవాలయం, నల్లగొండరోడ్డులోగల అర్ధనారీశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజామునుండే అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి శివలింగానికి శివార్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు పాలగణపతిశర్మ, పాల సదాశివశర్మ, డేరం జయప్రకాష్‌శర్మ, ఘంటసాల శివప్రసాద్ శర్మలు వేదమంత్రోచ్చరణలతో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో చేపల్లి సంధ్యారాణి నరేందర్, అలుగుల రామసాల్‌రెడ్డి, కట్ల నర్సిరెడ్డి, నీల విజయ్, భక్తులు పాల్గొన్నారు.